అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును. సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం
తెలుగు దినపత్రిక
aksharakalam@gmail.com

అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 248 | 19-10-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

# ప్రశాంతంగా బిసి బంద్



- ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
- అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు

## బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది

పండగ ముందు బంద్ నిర్వహణపై ఆగ్రహం
బస్సుల నిలిపివేతతో బస్టాండ్లలో పడిగాపులు




దీపావళికి ముందు బంద్ నిర్వహించడంపై ప్రయాణికులు భగ్గుమన్నారు. పండగ ముందు బస్సులు బంద్ ఏంటని నిలదీసారు. బంద్ చేస్తున్న నాయకులతో పలుచోట్ల వాగ్వాదానికి దిగారు. బస్సులు బంద చేస్తే గ్రామాలకు ఎలా వెళ్లాలని అన్నారు. బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

2 లో..



బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి.



2 లో..

## గతాన్ని మరచి మాట్లాడొద్దు

### పాక్‌కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక

పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు.

## ఎంపిల నివాస సముదాయంలో అగ్నిప్రమాదం

### సకాలంలో ఫైర్ ఇంజిన్లు రావడంతో తప్పిన ముప్పు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దిల్లీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎంపీల నివాస సముదాయ మైన బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక బృందాలు మంటలను అదుపులోకి తెచ్చాయి. రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి ఎదురుగా ఈ నివాస సముదాయం ఉంది. అనేక మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల నివాసాలు ఇందులో ఉన్నాయి. బాబా ఖరాగ్ సింగ్ మార్గ్‌లో ఉన్న బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం అందుకున్న అధికారులు.. 14 ఫైర్ ఇంజిన్లను అక్కడ మోహరించారు. దాదాపు గంటపాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ నివాస సముదాయాన్ని 2020లో ప్రారంభించారు.

## కంటి చికిత్స చేయిస్తా



2 లో..

### ఇంటి సమస్యకు తోడు ఆరోగ్య సమస్యలు బలగం మొగులయ్యకు కెటిఆర్ హామీ

ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

2 లో..



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

## తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం



బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్

2 లో..

## కాంగ్రెస్ మోసపూరిత విధానాలు



కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

2 లో..

## తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి ఉద్యమం

రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ఇవ్వడం వింత
ఆటోలతో ర్యాలీ నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు కవిత



## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన





2 లో..

## బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం

అందరి ఆమోదంతోనే ముందుకు సాగుతాం
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

# గతాన్ని మరచి మాట్లాడొద్దు

## పాక్ కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక

**లక్నో, అక్షరకలం ప్రతినిధి**

పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితే చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

## అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు

## మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# కంటి చికిత్స చేయిస్తా

## ఇంటి సమస్యకు తోడు ఆరోగ్య సమస్యలు

## బలగం మొగులయ్యకు కెటిఆర్ హామీ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

## అప్పుడే బిసిలకు రాజ్యాధికారం సాధ్యం

## బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు.

# ప్రశాంతంగా బిసి బంద్

## ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన

## బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు

## బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది

## బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు

## అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా



ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెళిశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు



డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో




ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది

## పండగ ముందు బంద్ నిర్వహణపై ఆగ్రహం

## బస్సుల నిలిపివేతతో బస్టాండ్లలో పడిగాపులు

దీపావళికి ముందు బంద్ నిర్వహించడంపై ప్రయాణికులు భగ్గుమన్నారు. పండగ ముందు బస్సులు బంద్ ఏంటని నిలదీసారు. బంద్ చేస్తున్న నాయకులతో పలుచోట్ల వాగ్వాదానికి దిగారు. బస్సులు బంద చేస్తే గ్రామాలకు ఎలా వెళ్లాలని అన్నారు. బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మరోవైపు దీపావళి పండుగతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించాలని కోరారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో గంటల తరబడి బస్ స్టేషన్‌లో వేచి ఉన్నట్లు ప్రయాణికులు చెప్పారు. మరోవైపు ప్రధాన బస్టాండ్ ఎంజీబీఎస్‌లోనూ ప్రయాణికులు బస్సులు లేక పడిగాపులు కాసారు. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, విజయవాడ, ఖమ్మం, సిద్దిపేట, సూర్యాపేట, నల్గొండ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా క్యాబ్ డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

## బిసి రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్సును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ తగ్గవద్దు' అని హెచ్చరించారు.

# సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

## ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి

## విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి

## అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం

## అందరి ఆమోదంతోనే ముందుకు సాగుతాం

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

**ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి**

కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసనసభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో అమలు చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి ఉద్యమం

## రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ఇవ్వడం వింత

## ఆటోలతో ర్యాలీ నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు.

# శ్రీవారి దర్శనం పేరుతో భక్తులకు టోకరా

## 4లక్షలు వసూలు చేసి దుండగుడి పరార్

## మోసగాడి కోసం పోలీసుల ఆరా

**తిరుమల,**

తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో ఓ దళారీ భక్తులను మోసగించి పరారయ్యాడు. శ్రీవారి సేవా టికెట్లు ఇప్పిస్తానని తెలంగాణ భక్తుల నుంచి రూ.4 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు ఆన్‌లైన్ ద్వారా వేసుకున్న అనంతరం ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. దీంతో ఓ భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఆ శ్రీనివాసుడిని కనులారా వీక్షించి పునీతులవుతుంటారు భక్తులు. ఏడాదిలో ఒక్కసారన్నా తిరుమలకు రావాలని తపించిపోతుంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల కొందరు మోసపూరితంగా వ్యవహరిస్తుంటారు. శ్రీవారి దర్శనం టికెట్లు ఇస్తామని.. దగ్గరుండి శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామంటూ భక్తులను నమ్మబలుకు తారు. వీరి మాయమాటలు నమ్మిన కొందరు భక్తులు త్వరగా శ్రీవారి దర్శనం అవుతుందని భావించి వారికి డబ్బులు ఇస్తుంటారు. తీరా తిరుమలకు వెళ్లాక సదరు వ్యక్తి మోహం చాటేయడంతో తాము మోసపోయి నట్లు గుర్తించి లబోదిబోమంటుంటారు. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే తిరుమలలో చోటు చేసుకుంది. శ్రీవారి సేవా టికెట్ల పేరుతో మోసానికి పాల్పడ్డాడు దళారి. శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హోంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ. అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్‌ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

# ఆదినా మసీదుపై మరోమారు వివాదం

## యూసుఫ్ పఠాన్ పోస్ట్‌తో తిరిగి గందరగోళం

**కోల్‌కతా**

భారత మాజీ క్రికెటర్, తృణమూల్ కాంగ్రెస్ టీఎంసీ ఎంపీ యూసుఫ్ పఠాన్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర రాజకీయ దుమారం రేపింది. మాల్దా జిల్లాలోని చారిత్రక అదినా మసీదుపై ఆయన చేసిన పోస్ట్‌తో పాత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కట్టడం మసీదు కాదని, అది ఆదినాథ్ ఆలయం అని బిజెపి వాదిస్తోంది. గురువారం యూసుఫ్ పఠాన్, మాల్దాలోని అదినా మసీదును సందర్శించిన ఫొటోలను 'ఎక్స్' లో పంచుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఉన్న అదినా మసీదు ఒక చారిత్రక కట్టడం. దీనిని 14వ శతాబ్దంలో ఇలియాస్ షాహీ వంశానికి చెందిన రెండో పాలకుడు సుల్తాన్ సికందర్ షా నిర్మించారని అంటారు. 1373-1375 మధ్య కాలంలో నిర్మించిన ఈ మసీదు, అప్పట్లో భారత ఉపఖండంలోనే అతిపెద్దదిగా ఉండేది‘ అని పఠాన్ తన పోస్టులో పేర్కొన్నారు. పఠాన్ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే బిజెపి బెంగాల్ శాఖ దీనిపై తీవ్రంగా స్పందించింది. అది అదినా మసీదు కాదని, ఆదినాథ్ ఆలయమని కౌంటర్ ఇచ్చింది. ఇదే సమయంలో పలువురు సోషల్ మీడియా యూజర్లు కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. అనేక చారిత్రక ఆధారాలను ఉటంకిస్తూ, ఒక హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసి దానిపై ఈ కట్టడాన్ని నిర్మించారని యూసుఫ్ పఠాన్‌కు సూచించారు. ఆదినా మసీదు వివాదాలకు కేంద్రంగా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది, వృందావన్‌కు చెందిన విశ్వవిద్యా ట్రస్ట్ అధ్యక్షుడు హిరణ్మోరు గోస్వామి నేతృత్వంలోని పూజారుల బృందం ఈ కట్టడంలోకి ప్రవేశించి హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించింది. కట్టడం లోపల హిందూ దేవతల విగ్రహాలు ఉన్నాయని, ఇది ఒకప్పుడు ఆలయమేనని వారు వాదించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు. ఈ ఘటన తర్వాత, భారత పురావస్తు శాఖ గోస్వామిపై కేసు నమోదు చేసింది. వివాదం నేపథ్యంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కట్టడాన్ని అధికారులు మూసివేశారు. భద్రతను కట్టుదిట్టం చేసి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక పోలీస్ చెక్‌పోస్ట్‌ను కూడా నెలకొల్పారు. అదినా మసీదును 1369లో బెంగాల్ సుల్తానేట్‌కు చెందిన సికందర్ షా నిర్మించారు. ఇది ఆ కాలపు ముస్లిం వాస్తుశిల్పానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఏఎస్ఐ పేర్కొంది. సికందర్ షా సమాధి కూడా ఇందులోనే ఉంది. తాజా పరిణామాలతో ఈ చారిత్రక కట్టడం మరోసారి వార్తల్లోకెక్కింది.

# దీపావాళి అంటేనే దీపాలు వెలగించడం

## లక్ష్మీపూజలతో పాటు ..ఇంట్లో దీపాల వెలుగు

**విజయవాడ,**

దీపావళికి ఇంట్లో దీపాలు వెలిగించడం, లక్ష్మీదేవికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఊరంతా దీపాలు వెలగించే సమయమిది. ఇళ్లల్లో అయితే ఇక చెప్పనక్కరలేదు. అయితే దీపాలు ఎక్కడెక్కడ వెలగిస్తే మంచిదో కూడా తెలుసుకోవాలి. దీపావళి అక్టోబర్ 20న సోమవారం జరుపుకుంటున్నారు. దీపావళి రోజున లక్ష్మీ దేవిని పూజించడంతో పాటు, లక్ష్మీ పూజలు చేయించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే ఇంట్లో దీపాలు వెలిగించడం కూడా చాలా పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఈ రోజున దీపాలు వెలిగించడం వల్ల ఇంటి నుండి ప్రతికూల శక్తి తొలగిపోయి సానుకూల శక్తి వస్తుందని నమ్ముతారు. కాబట్టి, దీపావళి రోజున ఇంట్లో ఆయా ప్రదేశాలలో దీపాలు వెలిగించడం శుభప్రదం. దీపావళి నాడు ఇంటి ప్రాంగణంలో దీపం వెలిగించాలి. ఇది ఇంటి నుండి ప్రతికూల శక్తిని దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని, జీవితంలో ఆనందాన్ని తెస్తుందని నమ్ముతారు. దీపావళి నాడు ఇంటి ప్రధాన ద్వారం వద్ద దీపం వెలిగించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం, అలా చేయడం వల్ల ఇంట్లో సంపద, శ్రేయస్సు పెరుగుతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. దీపావళి రోజున వంటగదిలో దీపం వెలిగించడం చాలా శుభప్రదంగా భావిస్తారు. వంటగదిలో దీపం వెలిగించడం ద్వారా, మీరు అన్నపూర్ణేశ్వరి ఆశీస్సులను పొందవచ్చు. దీపావళి నాడు, తులసి మొక్క దగ్గర దీపం వెలిగించాలి. తులసి మొక్క దగ్గర దీపం వెలిగించడం ద్వారా లక్ష్మీదేవి ఆశీస్సులను పొందవచ్చు. ఇది జీవితంలో ఆనందం, శాంతిని ఇస్తుందని నమ్ముతారు. తులసికోట వద్ద కార్తీక మాసంలో కూడా దీపాలు వెలిగిస్తారు. కొందరు దీపావళి నుంచి కార్తీకమాసం వరకు వెలిగిస్తూనే ఉంటారు.



# సాంస్కృతిక వారసత్వ చిహ్నాం మన దీపావళి

## దీపావళి రోజు లక్ష్మీపూజలకు ప్రత్యేకం

## ప్రమిదలలో నూనెతో దీపాలు వెలగించడం శుభకరం

**తిరుమల**

భారతీయ సాంస్కృతిక వారసత్వ చిహ్నాం మన దీపావళి. దీనికి అనేక కథనాలు మనకు కనిపిస్తాయి. ప్రధానంగా నరకాసురుడిని వధించన రోజుగా... దీపావళిని యుగయుగాలుగా జరుపుకొంటున్న పండుగ దీపావళి. భారతీయ సనాతన ధర్మం దీపారాధనకు విశిష్ట స్థానం ఇచ్చింది. దీపావళి నాడు లక్ష్మీ పూజ నిర్వహించాలని విష్ణు, మార్కండేయ పురాణాలు ప్రత్యేకంగా చెప్పాయి. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజును దీపావళిగా కూడా పేర్కొంటారు. దీపావళి నాటి సాయంత్రం ఇంటి ముంగిట కల్లాపు చల్లి ముగ్గులు పెట్టాలి. తులసికోట దగ్గర అలంకారాలు చేయాలి. అష్టయిశ్వైర్యాలు అనుగ్రహించే లక్ష్మీదేవితోపాటు గణపతిని కూడా అర్చించాలి. ప్రమిదల్లో దీపాలు వెలిగించాలి. షడ్రుచులతో కూడిన వంటకాలను నివేదించాలి. ధూప, దీప నివేదనలు పూర్తయిన తరువాత... ప్రమిదలను ఇంటి ముంగిట అలంకరించాలి. తులసికోట దగ్గర, ప్రతి గుమ్మానికి ఇరువైపులా దీపాలు పెట్టాలి. అలా దీపజ్యోతులతో ప్రకాశవంతమైన ఇంటికి మహాలక్ష్మి వచ్చి కొలువై ఉంటుందంటారు. దీపదర్శనం సకల పాపాలను పోగొడుతుంది. హృదయం అనే ప్రమిదలో భక్తి అనే తైలాన్ని



నింపి, విశ్వాసం అనే వత్తిని ప్రేమ అనే అగ్నితో జ్వలింపజేసేదే దీపం. కళ్ళలో కనిపించే వెలుగు దాని కాంతి, జ్ఞానం అనే జ్యోతి. దీపకాంతులు విరజిమ్మే ఇంట్లో లక్ష్మీదేవి నివసిస్తుందనీ, నిత్యం ఉభయ సంధ్యల్లో దీపాలు వెలిగే ఇంట సిరిసంపదలు, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని శాస్త్రవచనం. దీపావళి వేడుకలు ప్రాచీన కాలం నుంచి జరుగుతున్నాయి. పురాణాల్లో, ఇతిహాసాల్లో దీని ప్రస్తావన ఉంది. శ్రీఆదిశంకరాచార్యులు షణ్మత స్థాపన చేసినప్పుడు... పంచాయతన పూజా విధానంలో స్కంధునికి ప్రతీకగా... దీపారాధన ఏర్పాటు చేశారు. ఏ శుభ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా దీపారాధన చేయడం ఆచారం. దీపం అగ్నికి సంకేతం. సత్కార్యాన్ని అడ్డుకోవడానికి వచ్చిన దుష్టశక్తులను దహించేయాలన్నది దానిలోని అంతరార్థం. సృష్టి, స్థితి, లయలకు దీపంతో సంబంధం ఉంది. దీపంలో కనిపించే నీలం, తెలుపు, ఎరుపు రంగులు త్రిమూర్తులకు ప్రతీకలంటారు. అదే విధంగా, విద్య, శక్తి, ఐశ్వర్యాలను ప్రసాదించే సరస్వతి, దుర్గ, మహాలక్ష్మి ఆ దీపకాంతిలో కొలువై ఉంటారని పూర్వులు చెప్పారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల వారు తమతమ ఆనవాయితీల ప్రకారం ఈ పండుగను నిర్వహించుకుంటున్నారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో అయిదు రోజుల పాటు... ధనత్రయోదశి (లక్ష్మీ పూజ), నరకచతుర్దశి (నరక సంహారం), దీపావళి (నరకాసుర సంహారానికి ఆనందం ప్రకటించడం, పితృదేవతలను స్మరిస్తూ, భూలోకానికి వచ్చిన వారు తిరిగి ఊర్ధ్వలోకాలకు వెళ్ళే మార్గం సూచిస్తున్నట్టు దివిటీలు చూపించడం) ఆశ్వయుజ మాసం చివరిలో వస్తాయి. కార్తిక మాసం ప్రారంభం రోజును... అంటే 'బలి పాడ్యమి'గా పరిగణిస్తారు. ఆ రోజున గోవర్ధన పూజలు జరుగుతాయి. విదియనాడు సోదరి ఇంట సోదరుడు విందు (భగినీ హస్తభోజనం) ఆరగించి, దీవెనలు, కానుకలు ఇస్తాడు. ఇది రక్షాబంధన్‌ను పోలి ఉంటుంది. దక్షిణ భారతదేశంలో... నరక చతుర్దశి, దీపావళిగా... రెండు రోజుల పండుగగా దీన్ని నిర్వహిస్తారు. బెంగాల్ ప్రాంతంలో కాళీ పూజలు, తమిళనాడులో ప్రత్యేకంగా పితృ పూజలు చేస్తారు. దీపావళి ముందురోజే ఇంట్లో అందరూ తైలంతో అభ్యంగన స్నానం చెయ్యాలి. తైలంలో లక్ష్మి, జలంలో గంగ సూక్ష్మరూపంలో ఉంటారని శాస్త్రాలు చెప్పాయి. అలాగే దీపావళి రోజున కూడా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయాలి. ఆ రెండు రోజులూ ఉదయాన్నే ఇష్ట దైవాలను పూజించాలి. దీపాలను వెలిగించి, పూజామందిరం దగ్గర, ఇంటి ముందు, తులసికోట దగ్గర ఉంచాలి. ఇకపోతే దీపావళికి కొత్తగా వ్యాపారాల లెక్కలను ప్రారంభించడం కూడా ఆనవాయితీ. అందుకే పూజలు చేసిన మరుసటి రోజు వ్యాపారులు తమ వ్యాపారలకు సెలవు ఇస్తారు.

# స్వచ్ఛమైన గాలి..ఆరోగ్య జీవనం

## కాలుష్యం కట్టడితో సాధ్యం స్వచ్ఛాంద్రలో కలెక్టర్ పిలుపు

**విజయవాడ,**

స్వచ్ఛమైన గాలితో మనం ఆరోగ్యకరంగా జీవన ప్రయాణం కొనసాగించ వచ్చని.. ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులు వేస్తూ కాలుష్య కట్టడికి సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు.





క్టోబర్ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరువూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం స్థానిక రైతులకు కిలో రూ. 10కే వర్మీ కంపోస్టును అందజేశారు. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ, వైద్య ఆరోగ్యశాఖ, పీఎం సూర్యఘర్ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర అ 2047 సాకారానికి ముందడుగుగా ప్రతిఒక్కరూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రకు కృషిచేయాల్సిన అవసరముందని.. ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించడం, విస్తృతంగా మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించడం, పరిశ్రమల్లో కాలుష్యాన్ని తగ్గించే విధానాలను అనుసరించడం, పంట అవశేషాల్ని కాల్చకుండా నివారించడం వంటివి పాటించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఈ రోజు క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి) ఇతివృత్తంతో కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. మన దైనందిన జీవితంలో పర్యావరణహిత మార్గాలను అనుసరించడం ద్వారా మన భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అత్యంత విలువైన బహుమతిగా అందిద్దామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ర్యావరణ పరిరక్షణకు, మానవ ఆరోగ్యానికి రెండింటికీ స్వచ్ఛమైన గాలి అత్యంత అవసరమని.. కాలుష్యాన్ని కట్టడి చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందన్నారు. గాలి కాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో పాటు వివిధ అనారోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా పర్యావరణహితంగా దీపావళి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకుందామని, నిత్య జీవితంలో పర్యావరణహిత విధానాలను అనుసరిద్దామని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం అనుసంధానంతో గృహ కంపోస్టు పిట్‌తో పాటు ఇంకుడు గుంతల పనులను ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయంపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ-బైక్, సైకిళ్ల ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. గ్రీన్ అంబాసిడర్లతో పాటు తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా ఇస్తూ వ్యర్థాల నిర్వహణలో కీలక భాగస్వాములవుతున్న మహిళలను ప్రశంసా పత్రాలతో సత్కరించారు.కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, ఎంపీపీ జి.భారతి, గ్రామ సర్పంచ్ జి.శ్రీనివాసరావు, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, గ్రామ పెద్దలు ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది.!

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసు కుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్‌ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించారు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నాయి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీతిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు. వర్షాలకు రోడ్లు




అధ్వాన్నంగా మారాయి. ఎక్కడా తట్టెడు మన్ను పోయడం లేదు. ఉద్యోగుల్లో అవినీతి పెరిగింది. డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదు. ఎసిబి నామమాత్రపు దాడులను ఉద్యోగులు లెక్కచేయడం లేదు. ఇక కొత్తగా కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు నడుస్తోంది.ఆమె అవినీతిలో కూరుకుపోతున్న వైనం బాహాటంగా వినవస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తున్నది. దీనికితోడు సిఎం, మంత్రులు తనపై కక్షకట్టారని కొండా దంపతులు, కుటుంబం కూడా ఆరోపిస్తోంది.తాజాగా కేబినేట్‌కు డుమ్మా కొట్టారు. మొన్నటికి మొన్న మేడారం సమీక్షకు కూడా దూరంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌చార్జి మంత్రి పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అనుమానంతో ప్రభుత్వం ఆయనను ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నారన్న సమాచారంతో బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ముసలం పుట్టిందా అన్ని చర్చ సాగుతోంది. ఇన్నాళ్లూ గుట్టుగా సాగిన అవినీతి బయట ప్రజల్లో చర్చకు దారితీస్తోంది. మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ వర్సెస్ పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా కొన్నిరోజులుగా బయటికి వచ్చినవన్నీ కొన్ని మాత్రమే. కానీ, తెరవెనక అవినీతి అనకొండలు ఉన్నట్టు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో బయటపడింది. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విబేధాలు బయటపడినట్టు కనిపిస్తున్నా..ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంటు కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్టు సమాచారం. మైనింగ్‌లో గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. కంపెనీల వ్యవహారంపై కొంతకాలం కిందట మంత్రి కొండాకు ఉప్పందడంతో ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి కంపెనీతో డీల్‌కు ప్రయత్నించాడనే ఆరోపణలున్నాయి. ఈ పరిణామాల వల్లే మేడారం పనుల్లో సురేఖను దూరం పెట్టడం, ఓఎస్డీని తొలగించి మంగళవారం రాత్రి కొండా నివాసానికి పోలీసులను ఉసిగొల్పినట్టు స్పష్టమవుతున్నది. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం ఒక్కటే కనిపిస్తున్నా అనేక విధాలుగా అవినీతి గుప్పుమంటోంది. కెసిఆర్‌ను తిట్టిపోస్తూ ...వీరు కూడా అలాగే తయారయ్యారన్న ప్రచారం సాగుతోంది. పనులకు, బిల్లులకు పర్సెంటీజుల లేనిదే రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ అవినీతి ఎప్పటికైనా బద్దలు కాక తప్పదని బిఆర్‌ఎస్ ధీమాగా ఉంది. తమ అవినీతి వ్యవహారం ఇక బయటకు రాదన్న భరోసా కూడా ఉంది.

# మారుమూల గ్రామాలకు సైతం నెట్ సేవలు

### రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ బలోపేతం

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి

**న్యూఢిల్లీ,**

భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఖర్చులు ఎక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉండే పోస్టల్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే కాలంలో పోస్టల్ సంస్థను ఆదాయం అందించే సంస్థగా తీర్చిదిద్దుతామని పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు.ప్రస్తుతం గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటైన తర్వాత చాలా సంస్థలు ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని వివరించారు. బెంగళూర్ లాంటి ప్రాంతాల్లో ఒక ఎకో సిస్టం ఏర్పాటైందని.. ఆ ప్రాంతంతో విశాఖపట్నానికి పోలిక అవసరం లేదని స్పష్టం చేశారు. పోస్టల్, బీఎస్ఎన్ఎల్, తదితర సంస్థలను కామన్ మ్యాన్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచడానికి దాదాపుగా 20 వేల కొత్త సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వినియోగదారుల భద్రత కోసం సంచార్ సాతి యాప్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. టెలికాం వినియోగదారులను ౹÷నాన్షియల్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# తిరుపతి కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు

**తిరుపతి,**

తిరుపతి కలెక్టరేట్‌ను బాంబులతో పేల్చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించింది. కలెక్టర్ ఛాంబర్‌తో పాటు కార్యాలయంలోని వివిధ శాఖలకు చెందిన గదులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధరించారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయ అధికారిక మెయిల్‌కు తమిళనాడు నుంచి బెదిరింపు మెయిల్ వచ్చినట్టు గుర్తించారు. గడచిన 15 రోజులుగా బాంబు బెదిరింపుల మెయిల్స్ వరుసగా రావడం కలకలం రేపుతోంది.

# తిరుమల లడ్డూ ధరల పెంపు అబద్ధం

### దుష్ప్రచారాలను భక్తులు నమ్మవద్దు

### కొందరు కావాలనే అసత్యప్రచారాలు

### మండిపడ్డ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,**

శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అబద్ధాలు ప్రచారం చేయడంపై టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే కుట్రతో ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేయడం తగదన్నారు. లడ్డూ ప్రసాదం ధరల పెంపు వార్తలు పూర్తి అసత్యాలని, ఆధారాలు లేనివని ఆయన ఖండించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. తిరుమల లడ్డూను పెంచేందుకు టీటీడీ ప్రయత్నాలు చేస్తోందంటూ వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ప్రచారంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ... ధరల పెంపుపై క్లారిటీ ఇచ్చారు. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ ధరల పెంపు అంటూ నిరాధార వార్తలను ప్రసారం చేస్తున్నారని అన్నారు. టీటీడీపై కొన్ని ఛానళ్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. లడ్డూ ధరలను పెంచే ఉద్దేశం టీటీడీకి లేదని స్పష్టం చేశారు. టీటీడీ, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని నాయుడు పేర్కొన్నారు.

# ఆర్థిక సాయం మాత్రమే పేదరిక నిర్మూలన కాదు

### ఆత్మగౌరవంతో వారు ఎదిగేలా చేయాలి

### అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంపై బాబు

**అమరావతి,**

పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదని... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచి పనిచేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పీ-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

# పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం

### వైద్యరంగం అభివృద్ధికి మంచి అవకాశం

### ఎలాంటి నష్టం లేదన్న మంత్రి సత్యకుమార్

**విజయవాడ,**

పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం వల్ల నష్టం లేదని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి స్పష్టం చేశారు. వైసీపీ అసత్య ప్రచారంతో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెస్తే ప్రజలకు మంచి జరుగుతుందని వెల్లడించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 33 యేళ్ల తరువాత మళ్లీ ప్రభుత్వానికి ఆ కళాశాలు చెందుతాయని.. మెడికల్ కళాశాలలు పూర్తి అయితే 1500 సీట్లు వస్తాయని.. ఇందులో 725 సీట్లు పూర్తిగా ఉచితమని ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ప్రతి చోటా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఏదో మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 108, 104లను ప్రైవేటు వ్యక్తులతో నడిపారని గుర్తుచేసిన మంత్రి.. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పార్టనర్ షిప్‌తో చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అసెంబ్లీ కి రా చర్చిద్దాం అంటే వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. రిషికొండలో వందల కోట్లు తో భవనాలు నిర్మించారని.. మరి ఈ మెడికల్ కళాశాలలు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు చదువకుండా యువత మేదో సంపత్తిని జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. నర్సీపట్నంలో మెడికల్ కళశాలను జగన్ నిర్మించలేదని.. ఐదు వందల కోట్లు అయితే జగన్ ఖర్చు పెట్టింది ఇరవై కోట్లు మాత్రమే అని తెలిపారు. మెడికల్ కళాశాలకు ఆయన ఇచ్చే నిర్వచనం ఏమిటో జగన్‌కే అర్థం కాదంటూ దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ప్రజలను తక్కువ అంచనా చేసిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారని.. అయినా ఇంకా పాత పద్ధతిలోనే జగన్ వెళుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ ౹÷నాన్స్ స్కీం తెచ్చింది జగనే అని.. ఇప్పుడు ఆయనే విమర్శిస్తున్నారని అన్నారు. బీజేపీ అధికార ప్రతినిధులపై గురుతర బాధ్యతలు ఉన్నాయన్నారు. ఏ అంశం మాట్లాడినా ఆ విషయంపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఆగ్రహం, ఆనందం, ఆవేదన అయినా మీడియా సమావేశాల్లో, సభల్లో ముఖంలో కూడా కనిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

# తిరుమల పరకామణి చోరీ కేసు

### అధికారుల తీరుపై మైకోర్టు ఆగ్రహం

**అమరావతి,**

తిరుమల పరకామణి చోరీ కేసుపై టిటిడి తీరుపై ఏపీ హైకోర్టు మరోమారు అసహనం వ్యక్తం చేసింది. శుక్రవారం దీనిపై హైకోర్టులో విచారణ జరిగింది. సీజ్ చేసిన ఫైళ్లు, ప్రాథమిక దర్యాప్తు నివేదికను ఉన్నత న్యాయస్థానానికి సీఐడీ సమర్పించింది. ఈ ఘటనపై కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తితిదే ఈవోపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తితిదే అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. ఈ నెల 27న ఈవో న్యాయస్థానం ముందు హాజరు కావాలని ఆదేశించింది. లేని పక్షంలో రూ.20 వేల జరిమానా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. ఘటనపై కౌంటర్ దాఖలు చేసేందుకు తితిదే సమయం కోరింది. ఇందుకు సమయమిస్తూ విచారణను ఉన్నత న్యాయస్థానం ఈ నెల 27కు వాయిదా వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో తిరుమల పరకామణిలో చోరీ కేసు నమోదైంది. ఈ ఘటనపై 2023లోనే తితిదే విజిలెన్స్‌కు ఫిర్యాదు అందింది. ఉద్యోగి రవికుమార్ పెద్దఎత్తున పరకామణిని కొల్లగొట్టారని అందులో పేర్కొన్నారు. దీనిపై అప్పటి తితిదే అధికారులు సమగ్ర దర్యాప్తు జరపకుండా లోకాయుక్తతో రాజీ చేయించారు. శ్రీనివాసులు అనే వ్యక్తి పిటిషన్ వేయడంతో హైకోర్టు విచారణకు స్వీకరించింది. మరోవైపు దీనికి సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం సీఐడీ విచారణకు ఆదేశించింది. దీంతో పరకామణిలో దస్త్రాలను సీఐడీ సీజ్ చేసింది.

# కనకదుర్గమ్మకు కీర్తిలాల్ జ్యువెలర్స్ విరాళం

**విజయవాడ,**

ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు రూ.2కోట్ల విలువైన వజ్రాలతో కూడిన బంగారపు ఆభరణాలను కానుకగా అందించారు. కీర్తిలాల్ జ్యాయలరీ నిర్వాహకులు సూర్య చంద్రుల ఆభరణాలు, ముక్కుపుడక, బులాకీ, బొట్టు, సూత్రాలు, గొలుసు, కంఠాభరణాలను దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈవో శీనానాయక్‌లకు ఆలయ ప్రాంగణంలో ఇచ్చారు. 531 గ్రాముల బంగారం, వజ్రాలతో వాటిని తయారు చేయించారు. కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ సతీమణి లక్ష్మీరవి, మాజీ ఎంపీలు గోకరాజు గంగరాజు, కనుమూరి బాపిరాజు, కీర్తిలాల్ జ్యాయలరీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ దంపతులు పాల్గొన్నారు.

# గతంలో లాలూ హయంలో జంగిల్ రాజ్యం

**పాట్నా,**

ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ హయాంలో బిహార్‌లో 15 ఏళ్ల పాటు 'ఆటవిక రాజ్యం' సాగిందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. దీంతో రాష్ట్రం అర్ధ శతాబ్దం వెనక్కి వెళ్లిపోయిందని, ఆ సమయంలో బిహార్ గౌరవం, వైభవం, ప్రతిభ వంటివన్నీ కోల్పోయాయని తెలిపారు. ఇప్పుడు ఇదే 'జంగిల్ రాజ్' కొత్త ముఖాలతో ప్రజల ముందుకు వస్తోందని తేజస్వి యాదవ్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. బిహార్‌లోని పాట్నాలో శుక్రవారంనాడు జరిగిన మేథావుల సదస్సులో అమిత్‌షా మాట్లాడుతూ, ఆర్జేడీ ఆటవిక పాలనతో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బిహార్‌లో ఏర్పాటు చేసిన పరిశ్రమలన్నీ రాష్టాన్ని వదిలిపోయాయని చెప్పారు. అవినీతి కేసులో జైలు నుంచి లాలూ ప్రసాద్ వచ్చినప్పుడు ఏనుగుపై ఊరేగింపు జరిపారని, ఇదెంత సిగ్గుచోటు వ్యవహారమో మనం ఊహించలేమని అన్నారు. బిహార్‌లో అప్పట్లో మీరు 6 విడతల్లో ఎన్నికలు నిర్వహించిన విషయం లాలూ, రాహుల్ కంపెనీకి గుర్తుందా అని అమిత్‌షా ప్రశ్నించారు. భద్రతా ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని ఆర్జేడీ హయాంలో 6 విడతల్లో ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చిందని, బిహార్ ఇప్పుడు సురక్షితంగా ఉన్నందునే కేవలం రెండు విడతల్లోనే ఎన్నికలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కాగా, 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# జగన్ హయాంలో పోలవరం విధ్వంసం

### మళ్లీ ప్రాణంపోసిన ఘనత చంద్రబాబుదే: ఎమ్మెల్యే

**విజయవాడ,**

జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసం అయిందని మ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు ప్రాణం పోశారని ఉద్ఘాటించారు. తిరుపూర్‌లో మీడియాతో మాట్లాడాడుతూ..వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం దీపావళి శుభవార్త చెప్పిందని పేర్కొన్నారు. నిర్వాసితుల కోసం కూటమి ప్రభుత్వం తాజాగా రూ.1,100 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఇదే ఏడాది జనవరిలో మరో రూ.1000 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. 16 నెలల్లోనే నిర్వాసితులకు రూ.2,100 కోట్లు తమ ప్రభుత్వంలో విడుదల చేశామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏపీలోని సాగునీటి ప్రాజెక్టులను విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. రివర్స్ టెండరింగ్ పేరుతో మొత్తం పోలవరం ప్రాజెక్టుని వరదల్లో ముంచేశారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు గత వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ అసమర్థత కారణంగానే డయాఫ్రం వాల్ దెబ్బతిందని ఐఐటీ హైదరాబాద్ నిపుణులు వెల్లడించారని గుర్తుచేశారు. పోలవరం పూర్తికాకుండానే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు ఇస్తున్నట్లు జగన్ డ్రామా ఆడారని ఎద్దేవా చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే జాతికి అంకితం చేసి జగన్ నవ్వులపాలయ్యారని సెటైర్లు గుప్పించారు. అక్రమ ఇసుక దందా కోసం అన్నమయ్య ప్రాజెక్టును వరదల్లో ముంచేసి... 42 మంది ప్రాణాలు తీశారని ౹÷ర్ అయ్యారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసేలా తమ ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఇప్పటివరకు 86 శాతం పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని నొక్కిచెప్పారు. ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి

**హైదరాబాద్,**

నగరంలోని నిమ్స్ ఆసుపత్రి అనస్థీషియా వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి తీవ్ర కలకలం రేపుతోంది. మృతుడు బీఎస్సీ నర్సింగ్ చేస్తున్న నితిన్‌గా గుర్తించారు. గురువారం విధులకు హాజరైన నితిన్.. శుక్రవారం ఉదయం ఆపరేషన్ థియేటర్లో విగతజీవిగా పడి ఉన్నాడు. ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## వన్డే సిరీస్ నుంచి కామెరాన్ గ్రీన్ ఔట్

భారత్ తో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియాకు భారీ షాక్ తగిలింది. భారత్‌తో వన్డే సిరీస్ ప్రారంభానికి 2 రోజుల ముందు ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా సిరీస్ నుండి వైదొలిగాడు. అతడి స్థానంలో వన్డే సిరీస్ కోసం మార్నస్ లాబుషేన్‌ను ఆస్ట్రేలియా జట్టులోకి తీసుకున్నారు.కండరాల గాయం వల్ల కామెరూన్ గ్రీన్ భారత్‌తో జరిగే వన్డే సిరీస్ నుంచి వైదొలిగాడు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మకమైన యాషెస్ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా సెలెక్టర్లు ఎలాంటి రిస్క్ తీసుకోకూడదు అనుకుంటున్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో "కామెరాన్ గ్రీన్ కొంతకాలం పాటు రెస్ట్ తీసుకుంటాడు. ఆ తర్వాత యాషెస్ సిరీస్‌కు సిద్ధం కావడానికి షెఫీల్డ్ షీల్డ్ మూడో రౌండ్‌లో ఆడటానికి అవకాశం



ఉంటుందని" ఆసీస్ మేనేజ్‌మెంట్ ఓ ప్రకటనలో పేర్కొంది.కామెరూన్ గ్రీన్ స్థానంలో మార్నస్ లాబుషేన్‌ను ఆస్ట్రేలియా వన్డే జట్టులోకి తీసుకున్నారు. గురువారం క్వీన్స్‌లాండ్ తరపున షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లో 159 పరుగులు చేశాడు. దేశవాళీ సీజన్‌లో లాబుషేన్ కు ఇది నాల్గవ సెంచరీ. 31 ఏళ్ల లాబుషేన్ 66 అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌లలో ఆసీస్‌కు ఆడాడు. ఇందులో 34.64 సగటుతో, 83.56 స్ట్రైక్ రేట్‌తో 1871 పరుగులు సాధించాడు. లబుషేన్ భారత్‌తో 15 వన్డే మ్యాచ్‌లు ఆడాడు, అందులో 13 ఇన్నింగ్స్‌లలో 474 పరుగులు చేశాడు. ఇందులో 4 అర్ధ శతకాలు ఉన్నాయి. లాబుషేన్ 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై 58 పరుగులు చేశాడు.

భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్ జట్టు



భారత్: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, యశస్వి జైస్వాల్.

ఆస్ట్రేలియా: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కోనోలీ, అలెక్స్ కేరీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, మార్నస్ లాబుషేన్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, మాట్ రెన్‌షా, ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్. మాథ్యూ కునెమాన్, జోష్ ఫిలిప్.

భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్ షెడ్యూల్
మొదటి వన్డే - అక్టోబర్ 19వ తేదీన (పెర్త్)
రెండవ వన్డే - అక్టోబర్ 23వ తేదీన (అడిలైడ్)
మూడవ వన్డే - అక్టోబర్ 25వ తేదీన (సిడ్నీ)

భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లోని 3 మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి. ఉదయం 8:30 గంటలకు కెప్టెన్లు టాస్‌కు వస్తారు.




## కోహ్లీ చరిత్ర సృష్టిస్తారా?

భారతదేశ దిగ్గజ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్ళలో ఒకరు. విరాట్ దాదాపు 7 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. కోహ్లీ అక్టోబర్ 19 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆడనున్నారు. విరాట్ టెస్ట్, టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడతారు. కోహ్లీని మళ్లీ ఇండియన్ జెర్సీలో చూడటానికి అభిమానులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. అదే సమయంలో, ఆస్ట్రేలియాలో విరాట్ 4 పెద్ద రికార్డులు ఎదురు చూస్తున్నాయి. వాటిని అతను తన పేరు మీద రాసుకోనున్నారు. కుమార్ సంగాకర (14,234)ని వన్డేల్లో పరుగుల పరంగా అధిగమించి, విరాట్ కోహ్లీ వన్డే చరిత్రలో రెండో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్ కావచ్చు. సంగాకర వన్డేల్లో 14,234 పరుగులు చేశాడు. అదే సమయంలో, విరాట్ ఇప్పటివరకు 14,181 పరుగులు చేశాడు. కోహ్లీ, సంగాకర కంటే కేవలం 54 పరుగులు దూరంలో ఉన్నాడు, ఇది విరాట్ ఒక పెద్ద ఇన్నింగ్స్‌లో సాధించగలిగే ఒక మైలురాయి.విరాట్




కోహ్లీ వన్డే మ్యాచ్‌లలో 1,484 ఫోర్లు కొట్టాడు. 1,500 ఫోర్లు పూర్తి చేయడానికి కేవలం 16 ఫోర్లు మాత్రమే అవసరం. ఆస్ట్రేలియాలో విరాట్ 16 ఫోర్లు కొట్టడం ద్వారా ఒక ప్రత్యేకమైన విజయాన్ని తన పేరు మీద చేసుకోవచ్చు, ఇది అతని అద్భుతమైన వన్డే కెరీర్‌ను చూపుతుంది.విరాట్ కోహ్లీ ప్రస్తుతం సచిన్ టెండూల్కర్ సరసన ఉన్నాడు, ఎందుకంటే ఇద్దరు



దిగ్గజ బ్యాట్స్‌మెన్‌లు ఒక్కో ఫార్మాట్‌లో 51 సెంచరీలు సాధించారు. టెండూల్కర్ టెస్ట్ క్రికెట్‌లో 51 సెంచరీలు సాధించగా, కోహ్లీ వన్డేల్లో ఈ ఘనత సాధించాడు. మరో సెంచరీ



సాధించడంతో, విరాట్ కోహ్లీ ఒక ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డును బద్దలు కొట్టి సచిన్ టెండూల్కర్‌ను అధిగమిస్తాడు.విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియాలో 1000 వన్డే పరుగులు చేసిన మొదటి బ్యాట్స్‌మన్ కావచ్చు. విరాట్ ఆస్ట్రేలియాలో ఇప్పటివరకు 18 మ్యాచ్‌లు ఆడాడు, ఇందులో అతను 47.17 అద్భుతమైన సగటుతో 802 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాలో 1000 వన్డే పరుగులు పూర్తి చేయడానికి విరాట్‌కు 198 పరుగులు అవసరం. విరాట్ ఈ 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పరుగులు పూర్తి చేస్తారని అందరూ ఆశిస్తున్నారు.



## బుమ్రా లేకుండా బరిలోకి టీమ్ ఇండియా

భారత్ -ఆస్ట్రేలియా మధ్య మొదటి వన్డే మ్యాచ్ అక్టోబర్ 19న పెర్త్‌లో జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా నిలిచిన తర్వాత టీమ్ ఇండియా తన మొదటి వన్డే సిరీస్ ఆడనుంది. ఇది శుభమన్ గిల్ కెప్టెన్గా మొదటి వన్డే సిరీస్ కూడా కానుంది, అదే సమయంలో విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ కూడా చర్చనీయాంశంగా మారనున్నారు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమ్ ఇండియాలో యువత మరియు అనుభవం అద్భుతమైన కలయిక ఉంది. చాలా కాలంగా రోహిత్ శర్మ మరియు శుభ్‌మన్ గిల్ జోడీ వన్డేలలో ఓపెనింగ్ చేస్తూ వస్తున్నారు. గిల్ ప్రస్తుతం కెప్టెన్గా ఇంగ్లాండ్తో జరిగిన టెస్ట్ మ్యాచ్లో అద్భుత ప్రదర్శన చేశాడు, అక్కడ అతను 754 పరుగులు చేశాడు. ఇప్పుడు కెప్టెన్గా తన మొదటి వన్డే సిరీస్లో కూడా అలాంటి ప్రదర్శననే ఆశిస్తున్నారు. రోహిత్ శర్మ గత కొంతకాలంగా విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడు, అదే సమయంలో విరాట్ కోహ్లీ మరోసారి నంబర్-3 స్థానంలో ఆడనున్నాడు. అతను ఛాంపియన్స్ ట్రోఫీలో 54 కంటే ఎక్కువ సగటుతో 218 పరుగులు చేశాడు.ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్



ఇండియా టాప్ స్కోరర్ (243 పరుగులు) అయిన శ్రేయాస్ అయ్యర్ నంబర్-4 స్థానంలో బాధ్యతలను నిర్వర్తించవచ్చు, అతను వన్డే జట్టుకు వైస్ కెప్టెన్ కూడా. ఐదవ స్థానంలో 56.48



సగటుతో ఉన్న కెఎల్ రాహుల్ ఈసారి కూడా నంబర్-5 బాధ్యతను స్వీకరించవచ్చు మరియు వికెట్ కీపర్ పాత్రను కూడా పోషిస్తాడు. అక్షర్ పటేల్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్తో పాటు వైట్ బాల్ మ్యాచ్లలో మంచి బ్యాటింగ్ కూడా చేశాడు. ఈ సంవత్సరం అతను ఇంగ్లాండ్తో జరిగిన వన్డే సిరీస్లో 53 సగటుతో పరుగులు చేశాడు. అదే సమయంలో, నితీష్ కుమార్ రెడ్డికి ఫాస్ట్ బౌలింగ్ ఎంపికగా %ాణ×% అరంగేట్రం చేసే అవకాశం లభించవచ్చు. అతను జట్టులో నాల్గవ ఫాస్ట్ బౌలర్ పాత్రను పోషిస్తాడు.బౌలింగ్ దాడికి మహ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తాడు. రెండో ఫాస్ట్ బౌలర్ అర్ష్దీప్ సింగ్ కావచ్చు, అతని లెఫ్ట్-ఆర్మ్ యాంగిల్ ఆస్ట్రేలియా పిచ్లపై ప్రభావవంతంగా ఉండవచ్చు, అలాగే అతని వద్ద స్వింగ్ కూడా ఉంది. మూడవ ఫాస్ట్ బౌలింగ్ స్లాట్ కోసం ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రానా మధ్య పోటీ ఉంటుంది. జట్టు ప్రధాన స్పిన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ కావచ్చు. ఈ సిరీస్లో బుమ్రా ఆడటం లేదని, ఎందుకంటే అతనికి విశ్రాంతినిచ్చారు.

## కగిసో రబాడను విడుదల చేయనున్న గుజరాత్

గుజరాత్ టైటాన్స్ జట్టులో శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్, మహ్మద్ సిరాజ్, ప్రసిత్ కృష్ణ వంటి స్టార్ ఆటగాళ్లు ఉండగా, కొద్దిమంది ఆటగాళ్లను మాత్రమే మినీ వేలానికి విడుదల చేస్తారు. 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు పాయింట్ల పట్టికలో బెంగుళూర్, పంజాబ్, ముంబై తర్వాత నాల్గవ స్థానంలో నిలిచింది. ఆ జట్టు 2022లో ఛాంపియన్‌షిప్ గెలుచుకుని 2023లో ఫైనల్‌కు చేరుకుంది. ఈ రెండింటినీ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో గుజరాత్ ఆడింది. 2024లో శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. 2024లో గుజరాత్ ప్లేఆఫ్‌కు చేరుకోలేదు. 2025 సీజన్‌లో వారు ప్లేఆఫ్‌కు చేరుకున్నారు. అద్భుతమైన టాప్-ఆర్డర్, మిడిల్-ఆర్డర్ బ్యాటింగ్ ఉన్నప్పటికీ, వారు ఫాస్ట్ బౌలింగ్‌తో నిరాశ చెందారు. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ వంటి అద్భుతమైన భారతీయ ఫాస్ట్ బౌలర్లు ఉన్నప్పటికీ, విదేశీ బౌలర్ల అవసరం ఉంది. రబాడకు బ్యాకప్ ప్లేయర్ కూడా అవసరం. ఆ విషయంలో 2026 మినీ వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ ఈ 5 మంది ఆటగాళ్లను విడుదల చేయనుందని సమాచారం. ఆ 5 మంది ఆటగాళ్ల జాబితా ఇక్కడ ఉంది. కగిసో రబాడ గుజరాత్ టైటాన్స్ అతన్ని రూ. 9.25 కోట్లకు కొనుగోలు చేసింది. గత సీజన్‌లో అతను కేవలం 4 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. వ్యక్తిగత కారణాల వల్ల దక్షిణాఫ్రికాకు తిరిగి వచ్చినప్పుడు అతను సంచలనం సృష్టించాడు. ఆ సమయంలో అతను డ్రగ్ కేసులో కూడా చిక్కుకున్నాడు. అతను మంచి బౌలర్ అయినప్పటికీ, అతను కాంబినేషన్‌లో లేడు. కాబట్టి గుజరాత్ అతన్ని విడుదల చేయవచ్చు. కరీం జనత్ గుజరాత్ అతన్ని రూ. 75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే, విదేశీ ఆటగాడి స్థానంలో అతను అవసరం లేనందున గుజరాత్ అతన్ని విడుదల చేయాలని కోరుకుంటుంది. అతని స్థానంలో విదేశీ ఆల్ రౌండర్‌ను కొనుగోలు చేయాలని వారు ప్లాన్



చేస్తారు. జెరాల్డ్ కోయెట్జీ గత సీజన్‌లో కూడా అతను పేలవమైన ప్రదర్శన కనబరిచాడు. 4 మ్యాచ్‌ల్లో కేవలం 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అతను తరచుగా గాయపడుతుండటం వలన గుజరాత్ అతన్ని విడుదల చేయాలని యోచిస్తోంది. గుజరాత్ అతన్ని రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేయడం గమనార్హం. ఇషాంత్ శర్మ వయసు మీద పడుతుంది. కానీ అతను ఇంకా బాగా బౌలింగ్ చేస్తున్నాడు. మరోవైపు, అతని ఫిట్‌నెస్ పెద్ద సమస్య అవుతుంది. అతన్ని గుజరాత్ టైటాన్స్ రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. గుజరాత్ జట్టులో ఫినిషర్లకు కొరత లేదు. అతను 5, 6 స్థానాల్లో కూడా వస్తాడు. గుజరాత్ అతన్ని రూ. 1.70 కోట్లకు కొనుగోలు చేసింది. అతన్ని జట్టులో ఉంచే బదులు, తక్కువ ధరకు బ్యాకప్ ఆటగాడిని కొనుగోలు చేయవచ్చు. గత సీజన్‌లో అతనికి అవకాశం రాలేదు.

# రైతుల ప్రయోజనం కొరకే కపాస్ కిసాన్ యాప్..చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్

**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 18:**

కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసమే కపాస్ కిసాన్ యాప్ ను ప్రవేశపెట్టిందని, ఈ యాప్ వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్ సూచించారు. శనివారం కపాస్ కిసాన్ యాప్ పై మండలంలోని అందుగులపేట, సారంగపల్లి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, పత్తి రైతులు సీసీఐ లో పత్తి అమ్మడానికి గతంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ కపాస్ కిసాన్ అనే యాప్ ను తీసుకురావడం జరిగిందని, ఈ యాప్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ యాప్ లో ఫార్మర్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్, నిజ అమ్మకము అను మూడు దశల్లో ఈ యాప్ ను ఉపయోగించుకోవాలన్నారు. మొదటి దశ అయిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్లో పంటల వివరాలు నమోదు చేయడంతో పూర్తి అయిందన్నారు. రెండో దశ అయిన స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్లే స్టోర్ లో ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని, సమయము, తేదీ స్లాట్ బుక్ చేసుకొని, మండల పరిధిలోని రైతులకు కేటాయించబడిన సిసిఐ కేంద్రాలలో పత్తి అమ్మకము చేయవచ్చునని వివరించారు. ఈ స్లాట్ బుకింగ్ సమయంలో రైతులు పట్టాదారు పాసు పుస్తకంతో లింకు ఉన్న మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుందని, ఈ ఓటిపి నమోదు చేయడంతో స్లాట్ బుక్ పూర్తి అవుతుందని తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకంతో లింకు ఉన్న మొబైల్ నెంబర్లలో మార్పులు చేర్పులు ఉన్నట్లయితే వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఏఈఓ లాగర్ ఆప్ యందు మార్పులు చేర్పులకు అవకాశం ఉందని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా వరి కోతలను పూర్తిగా ఆరిన తర్వాత వరి కోతలను చేపట్టాలని, హార్వెస్టర్ బ్లోయర్ ఆన్ చేయాలని, పంక వేగం 18 నుంచి 20 ఆర్పియం మధ్య ఉంచాలని, ఈ విధంగా చేయడంతో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి అవకాశం కలుగుతుందని, దీంతో కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సైండ్ల కనకరాజు, ఆయా గ్రామాల రైతులు రాచకొండ కమల మనోహర్ రావు, ఫిరోజ్, బండి మహేందర్, కాసర్ల ప్రశాంత్, మహేందర్, గుడి మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

# 'కిక్కు' ఇవ్వని దరఖాస్తులు

**మద్యం టెండర్లకు తగ్గిన దరఖాస్తులు**

**గతంతో పోలిస్తే**

**భారీగా తగ్గుదల**

**ఈ సారి 3979 దరఖాస్తులు**

**తగ్గిన 21.77 కోట్ల ఆదాయం**

**ఫీజు పెంపే కారణమా.?**

**23న లక్కీ డ్రా**

**అక్షరకలం నల్గొండ**






సాధారణంగా మద్యం దుకాణాలకు దరఖాస్తులంటే విపరీతమైన డిమాండ్ ఉంటుంది. తక్కువ పెట్టుబడి తక్కువ సమయంలో ఎక్కువ లాభాలను చేకూర్చేవి అవే. అలాంటి దుకాణాలను ఎలాగైనా దక్కించుకోవాలని ప్రతి ఒక్కరూ ఆరాటపడుతుంటారు. అయితే ఈసారి మాత్రం నల్గొండ జిల్లాలోని ఆశావాహులు దక్కించుకోవాలని ప్రతి ఒక్కరూ ఆరాటపడుతుంటారు. అయితే ఈసారి మాత్రం నల్గొండ జిల్లాలో ఆశావాహులు టెండర్లు వేయడానికి ఆసక్తి చూపలేదు. నల్గొండ జిల్లాలోని 154 మద్యం దుకాణాల నిర్వహణకు గత నెల 26 నుంచి దరఖాస్తుల స్వీకరణను అధికారులు ప్రారంభించారు. అయితే గతి ఏడాదితో పోలిస్తే ఈసారి దరఖాస్తుల సంఖ్య తగ్గింది. శుక్రవారం వరకు 2439 దరఖాస్తులు రాగా గడువు ముగిసే శనివారం నాటికి 3979 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు రుసుము పెంచడంతోనే వెనకడుగు వేస్తున్నట్లు కొందరు వ్యాపారులు పేర్కొంటున్నారు.

### పెరిగిన దరఖాస్తు ఫీజు

2023-25 ఎక్సైజ్ పాలసీలో సంవత్సరానికి దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుండగా.. ఈసారి రూ.3 లక్షలకు పెంచారు. గతం కంటే రూ. లక్ష పెంచడంతో మద్యం వ్యాపారులు టెండర్లు వేద్దామా వద్దా అనే ఆలోచనలో పడి వెనకడుగు వేశారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోని మద్యం దుకాణాలకు డిమాండ్ ఉన్న తక్కువగానే దరఖాస్తులు వచ్చాయి.

### ఆఖరి రోజే లిక్కర్ కింగ్ ల ఎంట్రీ...

మద్యం వ్యాపారాన్ని ఏళ్ల తరబడి ఏలుతున్న లిక్కర్ కింగ్ లు ఆఖరు రోజు ఎంట్రీ ఇచ్చారు. ఇన్ని రోజులు పలువురు గ్రూపులుగా ఏర్పడి ఎక్కడెక్కడ.. ఏ షాపులకు టెండర్లు వేయాలని నిర్ణయించుకొని పార్ట్ నర్ లను ఎంచుకొని ఆఖరు రోజు కోసం ఎదురు చూశారు. గతంలో కూడా పలువురు పాత వ్యాపారులు పెద్దఎత్తున దరఖాస్తులు చివరి రోజు చేసుకున్నారు. చివరి రోజైతేనే కలిసి వస్తుందని సెంటిమెంట్తో ఆఖరి రోజే వేయాలని నిర్ణయించుకుని దరఖాస్తులు చేశారు. ఈసారి టెండర్ ఫీజు రూ.3లక్షలు చేయగా.. కొత్తగా రంగంలోకి దిగుతున్న వారు డబ్బు విషయంలో ఆలోచించి పార్ట్ నర్ గా వేస్తున్నారు. పలువురు సింగిల్ గా కాకుండా ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువమంది కొంత మొత్తాన్ని పెట్టుకొని వివిధ షాపులకు అధిక సంఖ్యలో టెండర్లు వేసి చేజిక్కించుకోవాలని దరఖాస్తులు చేశారు. ఏది ఏమైనా శనివారంతో వైన్స్ టెండర్ల గడువు ముగిసినటికి గతంతో పోలిస్తే దరఖాస్తుల సంఖ్య ఆదాయం భారీగా తగ్గింది. తగ్గిన దరఖాస్తులు...21.77 కోట్ల ఆదాయం...

నల్లగొండ జిల్లాలో ఈ సారి మొత్తం 154 మద్యం షాపులు ఉండగా అందులో 4 ఎస్టి వర్గానికి,14 ఎస్సీ వర్గానికి, 34 గౌడ సామాజిక వర్గానికి, ఓపెన్ కేటగిరీకి 102 మద్యం షాపులను కేటాయించారు. అయితే గత ఏడాది 151 మద్యం షాపులకు గాను 7057 దరఖాస్తులు రాగా 141 కోట్ల 14 లక్షల ఆదాయం వచ్చింది. ఈసారి 154 షాపులకు గాను 3979 దరఖాస్తులు మాత్రమే వచ్చి 119 కోట్ల 37 లక్షల ఆదాయం వచ్చింది. 3078 దరఖాస్తులు తగ్గి 21 కోట్ల 77 లక్షల ఆదాయం తగ్గింది.

### 23న లక్కీ డ్రా....

ఈనెల 23న ఉదయం 10 గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో మద్యం దుకాణాలకు డ్రా తీయనున్నట్లు సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. అయితే ఆశావాహులు మాత్రం అదృష్టం ఎవరిని వరిస్తుందో నని ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఆత్మకూరు మండల కేంద్రంలో బందుకు సంపూర్ణ మద్దతు

**బంద్ లో పాల్గొన్న బిజెపి, అఖిలపక్షం,ప్రజా సంఘాల నాయకులు**

**రేవంత్ సర్కార్ అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం**

**42% రిజర్వేషన్ సాధించేవరకు విశ్రమించం**

**బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి,**

**మాజీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం**

**ఆత్మకూరు,**

బీసీ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన బంద్ కార్యక్రమం ఆత్మకూరు మండల వ్యాప్తంగా విజయవంతమయింది,ఉదయం 7 గంటల నుంచే భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందము లతోపాటు అఖిలపక్ష నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మండల కేంద్రానికి చేరుకొని బంద్ లో పాల్గొని దుకాణాలు,వర్తక వాణిజ్య సముదాయాలు,స్కూల్లు, కాలేజీలు,బ్యాంకులు మూసి వేయించారు.అనంతరం పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ ప్రజా సంఘాలు,కుల సంఘాల నాయకులతో కలిసి అభివాదం చేశారు.ఈ సందర్భంగా ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి,ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, దీనికి కోర్టు తీర్పు నిదర్శనమని అన్నారు. 42% బీసీ రిజర్వేషన్లపై అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు.బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని,42 శాతం పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని,ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి,రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి,రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు.రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు.ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన విధంగా బీసీలకు 42% రిజర్వేషన్ సాధించేవరకు బిజెపి ఆధ్వర్యంలో పోరాడుతామని వారు స్పష్టం చేశారు.ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమాన్ని నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ,మండల ఉపాధ్యక్షుడు అర్వం సుధాకర్ మాదిగ,గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్, బీజేపీ జిల్లా నాయకులు వంగాల బుచ్చిరెడ్డి,సముద్రాల రవి మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, దళిత బహుజన జిల్లా నాయకుడు మోరే ఐలయ్య,కుక్కల కుమారస్వామి,బయ్య మాలగం, కుక్కల సదయ్య,వరికెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందే.

**రిజర్వేషన్ అమలు విధానంలో తమిళనాడుకు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా ?**

**మంచాల**

స్వతంత్ర భారతదేశంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో నష్టపోయింది మా బీసీ సమాజమే.. నష్టపోయిన సమాజానికి న్యాయం దక్కాలికోర్టుల ద్వారా కేసులు వేసి సాంకేతికంగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల నోటికాడి బుక్కను లాగేయడమేబిసి రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలిన్యాయం చేసే స్థానంలో అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ప్రకటించడం కాదు చిత్తశుద్ధితో వ్యవహరించి పార్లమెంట్లో చట్టం తేవాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగవివరణ:- స్వతంత్ర భారతదేశంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో నష్టపోయింది మా బీసీ సమాజమేనని, నష్టపోయిన సమాజానికి న్యాయం దక్కాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని అలాగే బిసి రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచి రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చాలి, పార్లమెంట్లో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు ఎమ్మార్పీఎస్ పరంగా సంపూర్ణంగా మద్దతు ప్రకటించి, బంధు విజయవంతం కోసం షాద్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ధర్నాను నిర్వహించి పలు షాపులను బంద్ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీలకు న్యాయం చేయాలని %వీ=ూూ% జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన నిరసన ధర్నాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. రిజర్వేషన్ అమలు విధానంలో తమిళనాడుకు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా ? అని ప్రశ్నించారు. జనాభా పెరిగిన దృశ్య దేశం మొత్తం ఒకే విధానాన్ని కొనసాగించి 50% రిజర్వేషన్ల నిబంధనను తొలగించి జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. కోర్టుల ద్వారా కేసులు వేసి సాంకేతికంగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల నోటికాడి బుక్కను లాక్కోవడమేనని మండిపడ్డారు. న్యాయం చేయాల్సిన స్థానంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ప్రకటించడం కాదు, న్యాయపరమైన సాంకేతిక అడ్డంకులు తొలిగేలా, సమస్యకు పరిష్కారం చూపేలా పార్లమెంట్లో చట్టం చేసి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల కల్పనప్పుడే 50% రిజర్వేషన్ల నిబంధన దాటిపోయిందని, వాటికి రాని అడ్డంకి బీసీలకు ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. గ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించేటప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు స్వాగతించాయని, 7% జనాబే ఉన్న జనాభాకు, పేదరికంకి మించి రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం 50% రిజర్వేషన్లు రావాలని, ఐనా కూడా ఇప్పుడూ కల్పించే 42% రిజర్వేషన్లకు కూడా అడ్డంకులు కల్పించడం న్యాయం కాదని మండిపడ్డారు.

# ఆత్మనూన్యత భావాన్ని విడనాడండి..

**ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలి.. ప్రతిబంధకాలను అధిగమించినప్పుడే అశించిన స్థాయికి ఎదుగుతాం.. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉన్నత శిఖరానికి చేరండి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**

**విజయవాడ,**

:ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడి, జీవిత లక్ష్యాన్ని నిర్ధేశించుకుని, ప్రతిబంధకాలను అధిగమించి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉత్తమ విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పరిశీలించేందుకు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గుణదల గంగిరెద్దుల దిబ్బలో గల సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థినీ, విద్యార్థులతో కలసి అల్పాహారం చేశారు. తొలిత జిల్లా కలెక్టర్ గంగిరెద్దుల దిబ్బలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖి చేశారు. 128 మంది ఇంటర్, పీజి విద్యార్థులకు గాను 114 మంది విద్యార్థులు హాజరయ్యారు. మెను ప్రకారం పెసరపప్పుపొంగలి, పుట్నాల చెట్నీ, కోడిగుడ్డు, మిల్లెట్ చిక్కీ, విద్యార్థులకు అందించే తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో వసతి పొంది విద్యనభ్యశించే విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడాలన్నారు. పేద విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి అధునాతన మౌలిక వసతులు. పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చిన్నతనంలో తాను కూడా హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యశించి ఈ స్థాయికి ఎదిగిన వాడినేనన్నారు.. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఎదురయ్యే ప్రతిబంధకాలను అధిగమించాలని అప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామన్నారు. ఎంతో మంది మహానుభావాలు వసతి గృహాలలో ఉండి చదువుకుని అత్యంత ప్రతిభావంతులయ్యారని వారిని ఆదర్శంగా తీసుకుని కష్టాన్ని ఇష్టంగా చేసుకుని శ్రమించాలని సూచించారు. విద్యార్థులకు స్టార్టప్, స్కిల్ దవలప్మెంట్ గురించి వివరించి వినూత్నంగా ఆలోచించేలా చర్యలు తీసుకోవాలని, ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ హబ్ను విద్యార్థులకు సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ సంక్షేమ అధికారి విద్యార్థుల భవిష్యత్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యంతులను చేసి పట్టుదలతో మంచి విద్యను అభ్యశించేందుకు కృషి చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారానికి ఒక రోజు హాస్టల్స్ను సందర్శించి నిర్వహణలో లోపాలను గుర్తిస్తే సరిచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కాచి చలార్చిన నీటీని వినియోగించాలన్నారు. హస్టల్స్కు సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్లను వాటర్ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుధ్యానికి అత్యంత ప్రాదాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యశించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహాంలో లివింగ్ రూమ్, డైనింగ్ కిచెన్ షెడ్ నిర్వహణకు సరిపోవడం లేదని, సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్ కంపౌండ్ వాల్ పై ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు చేపట్టేలా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సంక్షేమ వసతి గృహ తనిఖీలలో వెనకబడిన తరగతుల వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ. విజయదుర్గ, సిబ్బంది ఎం. రాజశేఖర్, రెహమాన్, పి. రాజశేఖర్, సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ.వనజా రమణి, సిబ్బంది ఎం.సమాదానం, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.





# నా కోడళ్ల వల్ల నా జీవితం కొత్తగా మారింది

టాలీవుడ్ అందాల నటి, ప్రఖ్యాత సీనియర్ యాక్ట్రెస్ అమల అక్కినేని ప్రస్తుతం సినిమాలకంటే కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. మూడేళ్ల క్రితం విడుదలైన 'ఒకే ఒక జీవితం' చిత్రంతో ఆమె చివరిసారిగా తెరపై కనిపించారు. అప్పటి నుంచి కొత్త సినిమాలకు సైన్ చేయకపోయినా, ఆమె పబ్లిక్ లైఫ్‌లో చురుకుగా ఉంటున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అమల అక్కినేని, తన కోడళ్లైన శోభిత ధూళిపాల నాగ చైతన్య భార్య), జైనబ్ (అఖిల్ అక్కినేని భార్య) గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమల మాట్లాడుతూ.. "నాకు అద్భుతమైన కోడళ్లు ఉన్నారు. వాళ్లు మంచి వ్యక్తిత్వం కలవారు. వాళ్ల వల్ల నా జీవితం కొత్తగా అనిపి స్తోంది. మా ఇంట్లో ఇప్పుడు నాకు 'గర్ల్స్ సర్కిల్' ఏర్పడింది," అంటూ నవ్వుతూ చెప్పారు. అమల తన స్వభావం గురించి చెబుతూ .. "నా కోడళ్లు ఇద్దరూ చాలా బిజీగా ఉంటారు, అది మంచి విషయం. యువత ఉత్సాహంగా, సృజనాత్మకంగా ఉండటం అవసరం. వాళ్లు తమ పనుల్లో బిజీగా ఉంటే నేను నా పనుల్లోనే ఉంటాను. సమయం దొరికినప్పుడు మేమంతా కలిసి సరదాగా గడుపుతాం. నేను డిమాండ్ చేసే అత్తను కాదు%ొ% అలాగే డిమాండ్ చేసే భార్యను కూడా కాదు," అంటూ చిరునవ్వుతో చెప్పారు. తన కుమారులు నాగ చైతన్య, అఖిల్ గురించి అమల గర్వంగా మాట్లాడారు. "వాళ్లు ఇద్దరూ అద్భుతమైన యువకులుగా ఎదిగారు. నాగార్జున గారికి వాళ్లపై అపారమైన ప్రేమ ఉంది. నేను నా బాధ్యతల పట్ల కచ్చితంగా ఉంటాను. పిల్లల విషయంలో ఎప్పుడు నిర్లక్ష్యం వహించను అని పేర్కొన్నారు.



# జీవితంలో ఏదీ ప్లాన్ చేసి రాదు

'ఎవరి జీవితం ఎప్పుడు ఎలాంటి మలుపు తీసుకుంటుందో చెప్పలేం. జీవితంలో ఏదీ ప్లాన్ చేసి రాదు.. అనుకోకుండా అలా జరిగిపోతుంటాయి.. అంతే..' అంటున్నారు మలయాళ మందారం అనుపమ పరమేశ్వరన్. తాజా సినిమా 'బైసన్' ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఆమె పై విధంగా స్పందించారు. ఇంకా చెబుతూ 'మంచి కథల్లో భాగం కావాలని ఇండస్ట్రీకి వచ్చాను. గడిచిన పదేళ్లలో వినూత్న కథా చిత్రాల్లో నటించాను. అంతెందుకు.. ఈ ఒక్క ఏడాదిలోనే డ్రాగన్, జానకీ వర్సస్ స్టేట్ ఆఫ్ కేరళ, పరదా, కిష్కింధపురి చిత్రాల్లో నటించాను. నాలుగూ వైవిధ్యమైన చిత్రాలే. త్వరలో అయిదో సినిమా కూడా రానున్నది. అదే 'బైసన్'. దర్శకుడు మారి సెల్వరాజ్‌తో 'పెరియేరుమ్ పేరుమాళ్' సినిమా చేయాల్సింది.





# ఆ భయం పోయింది!

"తెలుసుకదా' సినిమా విషయంలో రైటర్‌గా నాకో భయం ఉండేది. ప్రతీ సీన్‌లో పంచులు లేకపోతే ప్రేక్షకుల్ని మెప్పిస్తామా? లేదా? అని సందేహించాను. కానీ ఈ రోజు భయం పోయింది. విమల్ థియేటర్లో ప్రేక్షకుల మధ్య ఈ సినిమా చూశా. హౌస్‌ఫుల్ అయింది. ఫ్రెండ్స్, ఫ్యామిలీ అందరూ కలిసి ఎంజాయ్ చేసేలా సినిమాను తీర్చిదిద్దాం. ఈ దీపావళిని ఆనందభరితం చేసే సకుటుంబ కథా చిత్రమిది' అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన హీరోగా నీరజ కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన 'తెలుసుకదా' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. ఈ సినిమాలో తాము చెప్పిన పాయింట్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయిందని, విడుదలైన అన్ని కేంద్రాల్లో అద్భుతమైన స్పందన లభిస్తున్నదని దర్శకురాలు నీరజ కోన తెలిపారు.

# అసలైన దీపావళి సినిమా

'ఫ్యామిలీ అందరితో కలిసి కూర్చుని నవ్వుకునే సినిమా 'కె-ర్యాంప్'. మంచి సినిమా చేశామనే నమ్మకంతో ఉన్నాం. ఆ నమ్మకంతోనే థియేటర్లకు రండి అని ఆడియన్స్‌ని కాన్ఫిడెంట్‌గా పిలుస్తున్నాం. ఇది అసలైన దీపావళి సినిమా. అనుకున్నదానికంటే సినిమా బాగా వచ్చింది. నా అభిమానులు గర్వపడే సినిమా ఇది. ఇక నుంచి అలాంటి సినిమాలే చేస్తా. టికెట్ బుక్ చేయాలా వద్దా అనుకునేవారు కాన్ఫిడెంట్‌గా బుక్ చేసుకోండి. మీ డబ్బులు వృథా కావు. మిమ్మల్ని గ్యారెంటీగా నవ్విస్తాం.' అని కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కె-ర్యాంప్'. యుక్తి తరేజా కథానాయిక. జైన్స్ నాని దర్శకుడు. రాజేశ్ దండా, శివ బొమ్మకు నిర్మాతలు. నేడు (18) ఈ సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం మాట్లాడారు. 'ఈ సినిమా షూటింగ్ ఓ పిక్నిక్‌లా జరిగింది. సెట్‌లో నవ్వించిన ఏ సినిమా కూడా సక్సెస్ విషయంలో గురి తప్పదు. చేతన్ భరద్వాజ్ సంగీతం, సతీశ్ ఛాయాగ్రహణం సినిమాకు హైలైట్స్. దర్శకుడు జైన్స్ నాని 47రోజుల్లో షూటింగ్ పూర్తి చేశాడు. ఈ సినిమా కోసం కిరణ్ అబ్బవరం కంటిన్యూస్‌గా 48గంటలు పనిచేశాడు. కిరణ్ సినిమాలన్నీ ఒకెత్తు.. ఈ సినిమా ఒకెత్తు. అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా ఇది.' అని రాజేశ్ దండా పేర్కొన్నారు. తనకు అవకాశం ఇచ్చిన హాస్య మూవీస్‌కి దర్శకుడు జైన్స్ నాని కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా చిత్రబృందం అంతా మాట్లాడారు.



# ఘోస్ట్ హంటర్ వర్సెస్ ధన పిశాచి

దైవత్వానికి, దుష్టశక్తికి మధ్య జరిగే సమరం నేపథ్యంలో రూపొందిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. సుధీర్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకులు. బాలీవుడ్ నటి సోనాక్షిసిన్హా కీలక పాత్రధారి. నవంబర్ 7న విడుదలకానుంది. శుక్రవారం అగ్ర కథానాయకుడు మహేష్‌బాబు చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. పురాతన కాలంలో సంపదను కాపాడటానికి వేసే పిశాచ బంధనం అనే మంత్రాన్ని ఒకరి అత్యాశ కారణంగా ఓ ఘోస్ట్ హంటర్ బ్రేక్ చేస్తాడు. దీంతో ధనపిశాచ శాపగ్రస్త దయ్యం మేల్కొంటుంది. దీంతో ఘోస్ట్ హంటర్ ఆ దుష్టశక్తిని అడ్డుకోవడానికి బయలుదేరుతాడు. ఈ నేపథ్యంలో చోటుచేసుకునే ఉత్కంఠభరితమైన సంఘటనలతో ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. విజువల్స్ కట్టిపడేసేలా ఉన్నాయి. ధనపిశాచి పాత్రలో బాలీవుడ్ నటి సోనాక్షిసిన్హా అభినయం ప్రధానాకర్షణగా నిలిచింది. హీరో సుధీర్‌బాబు సరికొత్త మేకోవర్‌తో కనిపించారు.





# ఇది నిజంగా ఊహించని ట్విస్ట్?

'బలగం' వేణు దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మించనున్న 'ఎల్లమ్మ' సినిమాలో కథానాయకుడిగా నటించేదెవరు? అనే విషయం ఇన్నాళ్లూ ఓ ప్రహసనంగా సాగింది. ఈ క్రమంలో చాలామంది హీరోల పేర్లు వినిపించాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం అగ్ర సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఇందులో హీరోగా నటించే అవకాశాలున్నట్టు ఫిల్మ్ సర్కిల్స్‌లో ఓ ఊహించని వార్త బలంగా వినిపిస్తున్నది. గత పదిహేనేళ్లుగా దేవిశ్రీని కథానాయకుడిగా పరిచయం చేసేందుకు చాలా ప్రయత్నాలు జరిగాయి. కానీ ఆయన మాత్రం ససేమిరా అంటూ వచ్చారు. అయితే.. ఎందుకో 'ఎల్లమ్మ' కథ విని ఆయన ఆలోచనలో పడ్డట్టు ఫిల్మ్ వర్గాల సమాచారం. కొందరైతే ఇది ఎల్లమ్మతల్లి నిర్ణయమేనంటూ పోస్టులు పెడుతున్నారు. అదే నిజమైతే 'ఎల్లమ్మ' సినిమా స్థాయి ఇంకాస్త పెరిగినట్టే. ఇందులో కథానాయికగా కీర్తి సురేశ్ దాదాపుగా ఖరారైనట్టు తెలుస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సివుంది.

# స్కూల్ పిల్లల బస్ డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు తీసుకొని బాధ్యతతో వాహనం నడపాలి: డీఎస్పీ శ్రీ కె శివరాం రెడ్డి



**నల్గొండ, అక్టోబర్ 18 అక్షర కలం, ప్రతినిధి :**



ఇట్టి కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి కె శివరాం రెడ్డి గారు మాట్లాడుతూ , ఇటీవల ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు గుర్తు చేస్తూ, ఈ ప్రమాదాలలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనలు మనందరినీ కలిచి వేశాయి అని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల భద్రత కు సంబంధించి ??స్కూలు యాజమాన్యం, డ్రైవర్ల ఎంపికలో సరైన రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సీనియార్టీ ఉన్న డ్రైవర్లను( హెవీ లైసెన్స్ తో పాటు, బ్యాడ్జ్ ఉన్న) నియమించాలని, డ్రైవర్ తో పాటు బస్సులో ఒకరు కేర్ టేకర్ ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ??తప్పనిసరిగా బస్ కు %ఝంష్ట్ర ఎశ్ఙతీస ఝఎవతీఝ% ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఏదేని ప్రమాదం జరిగితే ఎవిడెన్స్ లాగా పనికి వస్తుందని సూచించారు. పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు డ్రైవర్ జాగ్రత్తలు పాటించాలని,యూనిఫామ్ ధరిస్తూ సమయ పాలన పాటించాలని, డ్రైవర్ నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. అదేవిధంగా బస్సులకు అన్ని డాక్యుమెంట్లు విధిగా ఉండాలని, వాహనం మంచి కండిషన్ లో ఉండాలని, నియమాలను ఎవరు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థుల ప్రాణ భద్రత మనందరి బాధ్యత అని అందరికీ గుర్తు చేశారు. తాగి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదని, నడిపితే వారిని పట్టుబడి చేసి జైలుకు పంపడం వాహనం సీజ్ చేయడం ఖాయమని హెచ్చరించారు.సెల్ఫోన్ మాట్లాడుతూ, పరధ్యానం తో వాహనం నడిపితే తప్పనిసరిగా ప్రమాదాలు అవుతాయని, జరిగే అనర్థాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.కార్యక్రమం లో వీడియో మరియు ఆడియో ద్వారా అవగాహన కల్పిస్తూ, అనంతరం డ్రైవర్ లతో కలిసి రోడ్డు భద్రతా నియమాల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నల్గొండ నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ రాఘవరావు గారు,ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య గారు, టూ టూన్ ఎస్సై సైదులు, జయకర్ నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు గారు, మరియు ప్రైవేటు పాఠశాలల యజమానులు, డ్రైవర్లు సుమారు 150 మంది వరకు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18:**





నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు, ఆస్తి పన్నులు వసూలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు కాబడి పనులు ప్రారంభం కానీ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా ప్రారంభించేలా చూడాలని, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ల స్థాయిలవారీగా జరిగిన నిర్మాణ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఫోటోలను పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. వివిధ కారణాలతో నిలుపుదల జరిగిన లబ్ధిదారుల వివరాలతో జాబితా రూపొందించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలని, మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించాలని, ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపాలిటీలకు సంబంధించి అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో అనధికార నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మురుగు కాలువల నిర్మాణాలలో సామాజిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు శ్రద్ధ వహించాలని, నివాస ప్రాంతాలు, మురుగు కాలువలు, అంతర్గత రహదారులపై ఎప్పటికప్పుడు చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించేలా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్ మోహన్ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి బన్సీలాల్, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ లో ఏపీ గవర్నర్ పర్యటన...

**అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి...**





ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ శనివారం నాడు కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్ ను సందర్శించారు.వీరి రాక సందర్భంగా స్థానికంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ముందుగా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్లే గ్రౌండ్లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరుకోగానే వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్ లు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి నేరుగా స్థానిక తెలంగాణ లాంచి స్టేషన్ కు బయలుదేరి నాగార్జున కొండను సందర్శించి అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం తెలంగాణ పర్యాటక శాఖ విజయ విహార్ గెస్ట్ హౌస్ లో బస చేసి తిరిగి ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ బయలుదేరనున్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18:**



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసై, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా షీ టీం సభ్యులు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహంలో జిల్లా షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించడం షీ టీం కర్తవ్యం అని తెలిపారు. యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల గురించి వివరించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించి వచ్చిన షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు శ్రవణ్, జ్యోతి, శ్రీలత, దివ్య, వసతి గృహం సంక్షేమ అధికారి కుమారస్వామి , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18:**



చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ జన్మదిన వేడుకలు శనివారం చెన్నూరు, మందమర్రి పట్టణాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో చెన్నూరు పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పట్టణంలోని దర్గాలో కార్యకర్తలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరంపట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్ లకు పండ్లు పంపిణీ చేశారు. సాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న ప్రసాదంమ వితరణ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బాల్క సుమన్ ఆరోగ్యంగా ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాబోయే రోజుల్లో బాల్క సుమన్ ఉన్నత పదవులని అలంకరించాలని ఆయన కోరారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం సైనికులుగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్, మహిళా నాయకురాలు, పాల్గొన్నారు. మందమర్రిలో ... పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ సార్ చౌరస్తాలో పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయి పంచి పెట్టి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో బాల్క సుమన్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, తోట సురేందర్,బట్టు రాజ్ కుమార్, కనకం రవీందర్ , పల్లె నర్సింహులు, మంతెన సుమన్, ముల్కల్ల రమేష్, అందే శ్రీకాంత్, సీపెల్లి సాగర్ బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, టీబీజీకేఎస్ నేతలు పాల్గొన్నారు.

# నర్సంపేట లో బంద్ విజయవంతం




**అక్షర కలం ( అక్టోబర్ 18, నర్సంపేట )**

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ శనివారం నర్సంపేట పట్టణంలో బీఆర్ఎస్, బీజేపీ, అధికార కాంగ్రెస్ పార్టీ బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్ లో పాల్గొన్నారు. స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.

# ఐక్య బీసీ సంఘాలు నిర్వహించిన బంద్ తో నిర్మానుషంగా మారినవాణిజ్య సముదాయాలు

**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 18 అక్షర కలం ప్రతినిధి:-**

42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు శనివారం మందమర్రి పట్టణం మార్కెట్ నందు బీసీ సంఘాల ర్యాలీకి మద్దతుగా విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. బీసీలకు స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్9వ షెడ్యూల్లో చేర్చాలని దానికి అవసరమైతే రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షులు సకినాలు శంకర్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని తెలియజేస్తూ ఈ 42% రిజర్వేషన్లు బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్య ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నామని, ఈరోజు బందులో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, బీసీ సంఘాల నాయకులకు, కుల సంఘాల నాయకులకు, దళిత సంఘాల నాయకులకు, వ్యాపార సంఘాల నాయకులకు, వ్యాపారస్తులకు, బిసి బందుకు సహకరించిన సబ్బండ వర్గాలకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కుదిరె అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు, కోశాధికారి శ్రీనివాస్,






ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, పారుపల్లి శివరామకృష్ణ, ఒద్దం సాగర్, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, నర్సోజి, హుస్సేన్, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, పోలు కుమార్, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్, పిట్టల కుమార్, పిట్టల రవి, సముద్రాల శ్రీనివాస్, గంగిపల్లి అంజిక, ప్రభాకర్, శ్రవణ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 18:**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ మండలానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అన్ని పార్టీల నాయకులు మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు స్టేను నిరసిస్తూ శనివారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త బంద్ మండలంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతానికి సహకరించిన ప్రజలకు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు, విద్యాసంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ బందును విజయవంతం చేసిన నాయి బ్రాహ్మణులు

## బిసి బందులో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి

**మిర్యాలగూడ అక్టోబర్ 18 అక్షర కలం**

మిర్యాలగూడ లో బీసీ బందుకు మద్దతుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ అధ్యక్షతన పట్టణంలో బైక్ ర్యాలీతో రాజీవ్ చౌక్ నుండి బయలుదేరి నినాదాలతో పూర్తి మద్దతు తో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. మిర్యాలగూడలో 100శాతం బీసీ బందును విజయవంతం చేయటం జరిగిందని అన్ని సంఘాలు ఏకమై బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి మరింత బలాన్ని చేకూర్చారని వారు అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం వాటాన్ని కల్పించాల్సిన అవసరం ఉన్నదని బంద్ ఫర్ జస్టిస్ అనే ఉద్యమాన్ని ప్రారంభించి బందుపై ముందస్తు సమాచారం ఇవ్వడంతో స్వచ్ఛందంగా దుకాణాలు బందు పాటించి మద్దతు ఇవ్వటాన్ని హర్షిస్తూ మరోసారి తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా ఈ ఉద్యమం జరిగిందని భవిష్యత్తులో బీసీలకు హక్కులు సాధించేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిసి సంఘాల బందులో మేము సైతం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ)

**మందమర్రి అక్టోబర్ 18 అక్షర కలం ప్రతినిధి:-**

ఐక్య బీసీ సంఘాలు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు శనివారం మందమర్రి మార్కెట్ లో అఖిలపక్ష పార్టీలు, కులసంఘాలు, తలపెట్టిన బీసీ బందుకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( అతవాలే) రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ పిండి రమేష్ ఆదేశాల మేరకు మార్కెట్ సెంటర్లో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి బీసీ బందులో ఆర్పిఐ (ఎ) పార్టీ మంచిర్యాల జిల్లా సీనియర్ నాయకులు పులిపాక శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు తెలియజేసి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఎండి. యాకుబ్, భారతపు తిరుపతి, రాములు తదితరులు పాల్గొన్నారు.



# రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి ...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఖమ్మం వైద్య కళాశాలలో నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు. వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు. కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని, అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు. వైద్య కోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పి.హెచ్.సి. లలో పని చేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచనలు సైతం చేయాలని కలెక్టర్ సూచించారు. అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన చెక్ లిస్ట్ మేనిఫెస్టో అనే పుస్తకం విద్యార్థులు చదవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు. ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు. మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటి కప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలని, ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే సోమవారం వెలుగులు నింపే దీపావళి పండుగను మనం జరుపు కుంటామని, అనారోగ్యం అనే చీకటితో నిండిన మనిషి జీవితంలో దీపావళి పండుగ లాగా వైద్యులు కూడా వెలుగులు నింపుతారని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు. విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, డా. రాజేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లు డా. సరిత, డా. సృజన, డా. వేణు, డా. కిరణ్ కుమార్, డా. రాంప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ముష్టికుంట్ల వాసికి పి.హెచ్డీ అవార్డ్.



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం జిల్లా,బోనకల్ మండలం, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కె. వి. నారాయణ్ కు "ది రైంటింగ్స్ అఫ్ ఆర్ కె నారాయణ్ బీ యాన్ ఎంరిచ్మెంట్ అఫ్ ఇండియన్ ఇంగ్లీష్ "అనే అంశం పై పరిశోధనకు ఉత్తర్ ప్రదేశ్ లోని యూనివర్సిటీ నుండి ఇంగ్లీష్ లో పీహెచ్.డి పట్టా పొందారు. ఈ అవార్డు రావటం పట్ల గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.ప్రస్తుతం ఖమ్మం లోని ఒక ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల్లో ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గ కమ్యూనికేషన్ స్కిల్స్ విభాగం లో పనిచేస్తున్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా తన సొంత ఇన్స్టిట్యూట్ ద్వారా పేద విద్యార్థుల కు కమ్యూనికేషన్ %ంఎఅశ్రీశ్రీం% లో శిక్షణ ఇస్తూ , ఎంతోమందికి ఆంగ్ల భాషా నైపుణ్యాలు నేర్పించారు. పుట్టి పెరిగింది గ్రామీణ నేపథ్యం, డిగ్రీ వరకు తెలుగు మీడియం అయినప్పటికీ పట్టుదలతో ఆంగ్ల భాష మీద పట్టు సంపాదించి పొరుగు జిల్లాలో సైతం మంచి పేరు తెచ్చుకున్నారు. ఒక అంశం మీద ఆసక్తి మరియు పట్టుదల ఉంటే ఏదయినా సాధించవచ్చు అని తెలిపారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కు వినతి పత్రం



అక్షర కలం/ భద్రాచలం

?తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాసరావు జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు భద్రాచలం బిపిఎల్ గెస్ట్ హౌస్‌కు విచ్చేశారు. ?భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో సభ్యులు స్వాగతం పలికి వినతిపత్రాన్ని సమర్పించారు.? వినతి పత్రంలో అభ్యర్థన:?ఏజెన్సీ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం భద్రాచలంలో ఒక అదనపు సెషన్స్ కోర్టు లేదా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ను ఏర్పాటు చేయాలని, లేక కొత్తగూడెంలోని కోర్టులలో ఒకదానిని భద్రాచలంకు తరలించాలని గౌరవ న్యాయమూర్తి ని కోరారు.?సమస్య, కారణాలు:?కేసుల పెండింగ్: భద్రాచలం మరియు మణుగూరు సబ్-డివిజన్లకు సంబంధించి ఆరు వందలకు పైగా సెషన్స్ కేసులు కొత్తగూడెం కోర్టులలో పెండింగ్‌లో ఉన్నాయి.?ప్రజల అసౌకర్యం: కోర్టులు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉండటం వలన, భౌగోళిక పరిస్థితుల కారణంగా, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది.?భద్రాచలం రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ కింద ఆర్టికల్ రెండు వందల నలభై నాలుగు (ఒక్కటి) ద్వారా పరిపాలించబడే దండకారణ్యంలోని గిరిజన ప్రాంతం.?గిరిజన ప్రాంత ప్రజలకు శీఘ్రగతిన న్యాయం అందించేందుకు తక్షణమే అదనపు సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసచారి, సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, సుపులేటి రాంబాబు మరియు బి. రామకృష్ణ, వి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## బి సి లకు మద్దత్తుగా సి పి ఎం న్యూ డెమోక్రసీ బి ఆర్ ఎస్ పార్టీల ఆధ్వర్యంలో

అక్షర కలం/ భద్రాచలం



బీసీ వర్గంలో భారతదేశ వ్యాప్తంగా నూట రెండు అనగారిన కులాలు అరవై రెండు శాతం అత్యధిక జనాభా కలిగి ఉన్నారు కాబట్టే బి సి లకునలభై రెండు శాతంరిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బంద్ లో భాగంగా చర్ల మండలంలో (న్యూడెమోక్రసీ,సి పి ఎం,బి ఆర్ ఎస్)పార్టీల ఆధ్వర్యంలో చర్ల వ్యాపారస్థులు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించి సంపూర్ణ మద్దత్తు ను తెలియచేసారు ఈ కార్యక్రమంలో సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్,బి ఆర్ ఎస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు దొడ్డి తాతారావులు, మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నలభై రెండు శాతం రిజర్వేషన్ కలిపించాల్సిన బాధ్యత మరిచిపోయి ఇవ్వాలా అన్ని పార్టీలతో కలిసి పాల్గొని దొంగ వైఖరిని అనుసరిస్తున్నాడని తక్షణమే నరేంద్ర మోడీ మొండి వైఖరి వీడనాడి పార్లమెంటు సట్ట సభల్లో విద్యలో ఉద్యోగాలలో బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని లేదంటే బీసీ సంఘాల జె ఎస్ సిల ను కలుపుకొని ప్రతిపక్ష పార్టీలు వామపక్ష పార్టీల పోరాటాలతో గద్దె దించుతామని నీకు గోరి కడతామని పోరాటాలు పురిటి గడ్డ చర్ల నుండి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బాలాజీ బందెల సంటి టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల పక్ష పార్టీల మద్దతుతో బంద్ విజయవంతం



అక్షర కలం/ భద్రాచలం

భద్రాచలంపట్టణంలోజరిగినటువంటి బంద్ లోపాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్. తెల్లం వెంకట్రావు బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్ కోరుతూ బీసీ సంఘాలు చేపట్టినటువంటి రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ ,సిపిఎం, సిపిఐ,న్యూ డెమోక్రసీ(యంఎల్), నాయి బ్రాహ్మణ, యం ఆర్ పి ఎస్, బి జె పి, పార్టీల నాయకులు కార్యకర్తలు మరియు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు స్వచ్ఛందంగా పాల్గొనిమద్దతు తెలుపుతూ ఈరోజు జరిగినటువంటి బంద్ ను విజయవంతం చేయడం జరిగినది




## 42శాతం రిజర్వేషన్లకై బీసీ సంఘాల బంద్ సక్సెస్

### నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





ఖమ్మం : విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖమ్మంలో బంద్ విజయవంతం అయ్యింది. ఖమ్మం నగరంలో శనివారం బీసీ సంఘాలు చేపట్టిన బంద్ ను విజయవంతం చేయడానికి 'నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక' నగర కమిటీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మం నగరం పాత బస్టాండ్ దగ్గర ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించి, క్షౌర వృత్తి చేస్తూ వినూతన పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఖమ్మం పాత బస్టాండ్ దగ్గర నుండి బల్లేపల్లి వరకు నాయి బ్రాహ్మణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి బందులో పాల్గొనడం అభినందనీయమన్నారు. రాష్ట్ర జనాభాలో 56శాతం ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. రాజకీయ పార్టీలన్నీ బీసీల 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినప్పటికీ అమలు విషయంలో ఎక్కడ జాప్యం జరుగుతుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలు పట్ల సిద్ధ శుద్ధి ఉంటే తక్షణమే 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు పార్లమెంట్లో బిసి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు అద్దంకి రవి, సెక్రటరీ దోమకొండ మధు, నగర కమిటీ నాయకులు, యూత్ కమిటీ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిడమనూరులో బీసీ బంద్ విజయవంతం...

అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి...

నిడమనూరు మండలంలో శనివారం బీసీ సంఘం అన్ని పార్టీలు కలిసి తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేయడం ప్రశ్నే లేదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు అన్ని విధాలుగా పోరాడతామని తెలిపారు. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బీసీ బంద్ ద్వారా బీజేపీ నేతలకు, కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేయడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ మట్టారెడ్డి, శివమారయ్య, నర్సింగ్ విజయ్‌కుమార్, అంకతి వెంకటరమణ, రాణి రమేష్, సతీష్, మెరుగు మధు, చర్క శ్రీను, ఆలంపల్లి కృష్ణ, కోట్ల సైదులు, మేరుగు శ్రీనివాస్, చంద్రశేఖర్, బోము హరి, కృష్ణయ్య, యాదగిరి, యెల్లేష్, జానీపాషా, బొల్లెపల్లి జానయ్య, సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే అనుబంధ సంఘాల నాయకులు, నియోజకవర్గ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కూడా పాల్గొన్నారు.



## హెచ్ఐవి నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18:



హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా హెచ్ఐవి నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత, ప్రోగ్రాం అధికారి డా, సుధాకర్ నాయక్ లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రజలకు వ్యాధి పట్ల ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షను రూపుమాపేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని పరీక్షలతో పాటు హెచ్ఐవి, ఎస్టిఐ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి నియంత్రణలో భాగస్వాములై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఓ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ నామ్ దేవ్, వైద్యాధికారులు, ఐసిటిసి కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా పద్ధతిన గురుకుల పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18:

జిల్లాలోని గురుకుల పాఠశాలలలో ఖాళీగా ఉన్న సీట్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్కీ డ్రా పద్ధతిన ఎంపిక చేసి భర్తీ చేయడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల సమక్షంలో



లక్కీ డ్రా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ, జిల్లాలోని గురుకుల బాలికల పాఠశాలలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు 74 సీట్లు ఖాళీగా ఉండగా, 37 సీట్లను భర్తీ చేయడం జరిగిందని, బాలుర గురుకుల పాఠశాలలలో 89 సీట్లు ఖాళీగా ఉండగా, 38 సీట్లను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 3 సార్లు పరీక్ష రాత పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని, చివరిగా సీట్ల భర్తీకి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీసీ జేఏసీసంఘం శనివారం బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీంచారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

# బందులో అఖిలపక్ష పార్టీలో విభేదాలు

**మక్తల్:**

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శనివారం ర్యాలి,బందు నిర్వ హించారు. బందులో అఖిలపక్షంలోని బి సి నాయకుల పార్టీలో మద్య విభేదాల వల్లా ఎవరికి వారే యమునా తిరులా ఏ పార్టీకి వారు ఆ పార్టీ వాళ్లే కార్యకర్తలు,నాయకులు బైకులపై జండాలను పట్టుకుని పట్టణ పురవీధుల గుండా ర్యాలీలు నిర్వహించారు. కాంగ్రెస్. వామపక్ష పార్టీలు కలిసిపోగా జనసేన డీఎస్పీ. డీఎస్పీ. వారి కార్యకర్త నాయకులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్





చౌరస్తాలో కలుసుకు న్నారు. తెరాస పార్టీ కార్యకర్తలువిడివిడిగా నాయకులు బైకులపై చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వేళ్ళిపోయారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు సాధించుకోవడానికి బిజేపి మినహ అఖిలపక్షంలో బీసీ నాయకుల మధ్యనే సఖ్యత లేకపోతే ప్రభుత్వంపై ఒత్తిడి ఎలా వస్తుందని పలువురు బీసీ ఎత్తర నాయకులు చర్చించుకుంటున్నారు. అంబేద్కర్ చౌరస్తాలో చేరిన నాయకులు ఆయా పార్టీలోనే ప్రముఖులు మాట్లాడుతూ బీసీలను ఎదగనివ్వ కుండా అణగదొక్కుతున్నారని. రిజర్వేషన్లు సాధించేవరకు అందరం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పలువురు అన్నారు. రాష్ట్రంలో మెజార్టీగా బీసీల జనాభా ఉందని సర్వే ప్రకారం దానికి అనుగుణం గా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని క్యాబినెట్ తీర్మానం చేసి గవర్నర్కు పంపిన దానిని ఆమోదించకపోవడం దురదృష్టకరమని పలువురు అన్నారు. 42 శాతం రిజర్వేషన్స్ సాధించేంతవరకు బి అన్ని పార్టీల్లోని బీసీ నాయకులు కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపు ఇచ్చారు. బందులో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మక్తల్ సీఐ రామ్ లాల్. ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి .తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తెలంగాణ బిసి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బంద్......



**అక్షర కలం**

తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బందులో భాగంగా శనివారం నాడు నందికొండ మున్సిపాలిటీలో రెండు కాలనీలలో బంద్ ప్రశాంతంగా జరిగింది. బీసీ జేఏసీ మరియు అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక నాట్కో ట్రస్ట్ , వ్యాపార సంస్థలు , ప్రభుత్వ సంస్థలు ,విద్యాసంస్థలు , బ్యాంకులు బంద్ చేసి అనంతరం ఇందిరాగాంధీ బొమ్మ సర్కిల్ నందు ధర్నా రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చేవరకు ఈ పోరాటం ఆగదు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు హీరే కార్ రమేష్ జీ, ఉర శ్రీనివాస్ , ఉక్కు ,ఆర్ ఎల్ ప్రసాదు ,శ్రీనివాస చారి , వెంకన్న ముదిరాజు ,చంద్రయ్య యాదవ్ ,దుర్గయ్య ,అఖిలపక్ష నాయకులు కాంగ్రెస్ నాయకులు %ఖ%.రామకృష్ణారెడ్డి ,మాయకోటి శంకర్ ,మంజుల జనార్ధన్ ,%జూవీ% వల్లపూర్ నాగర్జున ,హరి చందు ,%ఎతీజూం% నాయకులు ఆదాస్ విక్రమ్ , %ఎయిజూ% నాయకులు రామదాసు , జిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ బంద్ కు మద్దతుగా కాంగ్రెస్ ర్యాలీ



**నల్లగొండ, 18 అక్టోబర్ ( అక్షర కలం ):**

జిల్లాకేం ద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ బంద్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ర్యాలీ నిర్వహించింది. బీసీ బంద్ కు మద్దతుగా ర్యాలీ నిర్వహించిన అనంతరం నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ మీడియాతో మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ నేడు బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, రాజకీయ రంగాల్లో బీసీలకు అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని... బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదమనీ.. బీసీలకు 42% రిజర్వేషన్ అనే ఈ న్యాయమైన కోరిక సాధించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతదన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిపిఐ(ఎం) ప్లే కార్డులతో నిరసన

**నాంపల్లి, అక్షర కలం/ ప్రతినిధి :**

బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో తేవాలని శనివారం నాంపల్లి మండల కేంద్రంలో సిపిఎం, మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ నాంపల్లి బస్టాండు నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించిప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ, బీసీలకు42% రిజర్వేషన్ రాకుండా బిజెపి అడ్డుకుంటుందని ఆయన అన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని ఆరు నెలలైనా కేంద్రం స్పందించలేదనిఆయన అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ను ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో9ని విడుదల చేసిందన్నారు. ఆ జీవో పై హైకోర్టు స్టే విధించిందని, ఆ స్టేను





సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్ ను తిరస్కరించిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత బిజెపి పార్టీ పైనే ఉందన్నారు చేయాల్సిన బాధ్యత బిజెపి పై ఉందని ఆయన డిమాండ్ చేశారు . అనంతరం మండల నాంపల్లి కేంద్రంలో వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు సంపూర్ణంగా ప్రభుత్వ కార్యాలయాలు మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, అందుగుల రాములు, కొమ్ము ముఖేష్ పెరుమండ్ల రాజు, సైదులు, వెంకటయ్య, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ ప్రశాంతం

## బందును విజయవంతం చేయడానికి తెల్లవారుజామునే రొడ్డెక్కిన బీసీ నేతలు

## సెలవు ప్రకటించిన విద్యాసంస్థలు

## మద్దతు పలికిన వర్తక, వాణిజ్య సంస్థలు

## మధ్యాహ్నం వరకు డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు

## కాంగ్రెస్, సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## నల్లగొండలో వ్యక్తిపై కేసు నమోదు

**అక్షరకలం నల్గొండ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బిసి జెఎసి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బీసీ బందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ముగిసింది. బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, విద్యా రంగంలో రాయితీలు వంటి డిమాండ్లతో బీసీ సంఘాలు బంద్ కు పిలుపునిచ్చాయి. బందును విజయవంతం చేయడానికి బీసీ సంఘం నేతలు రాజకీయ నాయకులు తెల్లవారుజాము నుంచే రోడ్డు ఎక్కారు. విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి. వర్తక వాణిజ్య సంస్థలు బందుకు సంపూర్ణ మద్దతు తెలిపాయి. మధ్యాహ్నం వరకు ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. రవాణా వ్యవస్థపై స్వల్ప ప్రభావం తప్ప పెద్దగా ఇబ్బంది లేకుండా ప్రజలు సహకరించారు. పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ప్రతి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. పలువురు బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ బంద్ విజయవంతమైందని, బీసీలకు తగిన హక్కులు అందేవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. మొత్తం మీద బీసీ బంద్ శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది.

### జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శనివారం తలపెట్టిన బంధు సందర్భంగా కాంగ్రెస్, సిపిఎం ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుండి ఎన్జీ కళాశాల మీదుగా రామగిరి, బస్టాండ్, ప్రకాశం బజార్, దేవరకొండ రోడ్డు, డిఈఓ ఆఫీస్





నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. సిపిఎం ఆధ్వర్యంలో దొడ్డ కొమురయ్య భవనం నుండి బస్టాండ్, రామగిరి, శివాజీ నగర్, పెద్ద గడియారం, ప్రకాశం బజార్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. కాగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ అనంతరం ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ..రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ దేశంలో మార్పు కోసం మేమెంతో మాకు అంత అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని అన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి గవర్నర్ కు పంపించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు బిజెపి మొదటి నుంచి మోకాలడ్డుతుందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై న్యాయస్థానాలలో చుక్కెదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ బీసీల 42 శాతం రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు న్యాయం చేసే విధంగా కృషి చేశాడని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేస్తుందని అన్నారు. నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే



విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

బీసీల ను బిజెపి పట్టించుకోవడంలేదని విమర్శించారు. బీసీ బంద్ కు సహకరించిన విద్యా, వ్యాపార సంస్థలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.


### ఒకరిపై కేసు...

రాష్ట్రంలో అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్ల బంద్ కు రోడ్డెక్కాయి. శనివారం తలపెట్టిన బిసి బందు లో భాగంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నాయి. అయితే నల్లగొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల చర్లపల్లి వద్ద గల పవన్ నెక్స షోరూం ఓపెన్ చేసి ఉండడంతో అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి షోరూం పై కి రాయి విసరడంతో షోరూమ్ అద్దాలు ధ్వంసం అయ్యాయి. షోరూం నిర్వాహకులు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకోగానే నల్గొండ డి.ఎస్.పి ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా రాయి విసిరిన వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేశారు. విషయంపై రూరల్ ఎస్సై సైదా బాబును వివరణ కోరగా ఇది పార్టీ పరంగా జరిగింది కాదు. కావాలనే వ్యక్తిగత కారణాలతో చల్లపల్లి కి చెందినటువంటి ఓ వ్యక్తి షో రూమ్ పైకి రాయి విసిరారని అతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

# అమ్యామ్యాలతో.. అనుమతులు - పలు శాఖ అధికారుల చేతివాటం

**అక్షర కలం/ ఖమ్మం నగరం:**

ఖమ్మం, దీపావళి పర్వదినం అంటేనే. మొదట మనకు గుర్తొచ్చేది బాణసంచా. పిల్లల నుంచి పెద్దల వరకు టపాసులు విక్రయించుకొని కాల్చడం సర్వ సాధారణం. టపాసులు దుకాణాలు ఏర్పాటు చేయడానికి గాను రెవెన్యూ, పురపాలక, విద్యుత్, అగ్నిమాపక, పోలీసు శాఖ ల నుంచి అనుమతులు తప్పనిసరి. ఇదే అదనుగా టపాసుల దుకాణాల అనుమతి కోసం పలు శాఖల అధికారులు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో అనుమతి కోసం మామూళ్ల చెల్లింపు కై దుకాణదారులు వెచ్చించడంతో ఆభారం వినియోగదారుల పై పడి టపాసులధరలు పెంచుతూ ఆర్థిక భారం అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు పూర్తిగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలి. ఇదే అదనుగా పరిశీలనలో పలువురు సంబంధించిన అధికారులు మామూళ్ల మత్తులో తూగుతూ అనుమతి ఇస్తున్నారని,ఈ క్రమంలోనే ఈ భారం బాణసంచా ధరలపై మోపి విక్రయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు దుకాణాదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పేద ప్రజలు అధిక నిత్యావసర ధరలు భారంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమ పిల్లలకు బాణసంచా కాల్చుటకు ఎటువంటి చర్యలు తీసుకుంటారో పేద ప్రజలకు తెలియాల్సిన ప్.పరిస్థితి నెలకొంది.







# ఒక్క అవకాశం ఇచ్చి చూడండి..!

## సఖ్యత ఫ్యామిలీ కౌన్సిలింగ్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18:**



న్యాయ విభజన (జ్యూడిషియల్ సెపరేషన్) అనేది వివాహ చట్టాలలో ఒక న్యాయపరమైన విధానం. భారతీయ చట్టం ప్రకారం కోర్టు ఆదేశాల మేరకు భార్యాభర్తలు విడిగా జీవించడానికి అనుమతి ఇచ్చే ప్రక్రియ. దీని ద్వారా భర్త, భార్య ఒకరికొకరు నుండి వేరుగా నివసించవచ్చని అనుమతి ఇస్తుంది. ఇది వివాహ రద్దు కంటే తక్కువ తీవ్రత కలిగిన చర్య.. ఈ ఆర్డర్ ద్వారా తాత్కాలికంగా సంబంధాన్ని పక్కన పెట్టి, ఆత్మ పరిశీలనకు, సరిచూడడానికి అవకాశం కల్పిస్తుంది.

### చట్టంలో ఏం చెప్పింది?



హిందూ మ్యారేజ్ యాక్ట్, 1955: సెక్షన్ 10 ప్రకారం జ్యూడిషియల్ సెపరేషన్ కోసం కోర్టుకు అభ్యర్థించవచ్చు.. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్, 1954, ఇండియన్ డివోర్స్ యాక్ట్, 1869 వంటి చట్టాల్లో కూడా ఈ విధానం ఉంది. భార్య లేదా భర్త (ధర్మపత్ని, ధర్మపతి) తమ జీవిత భాగస్వామి నుండి విడిగా జీవించాలనుకునే పక్షంలో, కోర్టులో పెటిషన్ వేయవచ్చు.. కోర్టు ఏదైనా కారణాలు (అడల్టరీ, క్రూరత్వం, విడిపోయిన జీవితం, మానసిక వ్యాధులు, లైంగిక వైకల్యం, ధర్మబద్ధమైన కర్తవ్యం చేయకపోవడం, సాంప్రదాయ మతానుసారం జీవించకపోవడం వంటి కారణాలతో ఏదైనా ఉందని గౌరవ కోర్ట్ భావిస్తే గౌరవ కోర్ట్ జ్యూడిషియల్ సెపరేషన్ డిక్రీను జారీ చేస్తుంది. జ్యూడిషియల్ సెపరేషన్ వల్ల భార్యాభర్తలు చట్టపరంగా విడిగా జీవించడానికి అనుమతి ఉంటుంది, కానీ విడాకులు ఇంకా అధికారికంగా జరుగవు.. భార్యకి విడిగా జీవించే సమయంలో ఆస్తిపై ప్రత్యేక హక్కులు ఉంటాయి. అదే సమయంలో హక్కులు అమలు చేయవచ్చు

### ఎవరు కోరవచ్చు?

విడాకులకు ముందు ఒక అవకాశం ఇవ్వాలనుకునేవారు, మతపరంగా విడాకులు అభ్యంతరం ఉన్నవారు, చిన్నపిల్లల వల్ల విడాకులు నిర్ణయం వెంటనే తీసుకోలేని వారు జ్యూడియేషియల్ సెపరేషన్ కోరవచ్చు. ఇది ఒక న్యాయపరమైన అవధి. ఇది దంపతులకు తమ సంబంధాన్ని కొనసాగించడానికి లేదా విడిపోవడానికి ముందుస్తు మెట్టుగా కూడా కావచ్చు.

(అడ్వకేట్ రాజలింగు మోతె, 9676761221)

# ఆమనగల్లు ధర్నాలో రాష్ట్ర మంత్రి



**అక్షర కలం, ఆమనగల్లు**

: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాడుదామని రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. శనివారం ఆమనగల్లులో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తమిళనాడు లాగా షెడ్యూల్ తొమ్మిదిని సవరించి బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఐక్యవేదిక జేఏసీ నాయకులు చుక్కలాజి గౌడ్, తల్లోజి రామకృష్ణ, ఎంగలి బాలకృష్ణ, అవ్వారి శివలింగం, చుక్క నిరంజన్ గౌడ్, కోట్ల వెంకటేష్, దుడ్డు ఆంజనేయులు, గాజుల శీను, సయ్యద్ ఖలీల్, గోల్డ్ రాము, నాగిళ్ల జగన్ పాల్గొన్నారు.

# ఆమనగల్లులో బంద్ విజయవంతం

**అక్షర కలం, ఆమనగల్లు :**

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం



ఆమనగల్లు పట్టణ కేంద్రంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుంచే దుకాణ సముదాయలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూత పడ్డాయి. బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. మెడికల్ షాపులు మినహా మిగత షాప్ లన్నీ ఈ బంద్ కు కాంగ్రెస్, భాజపా, బీఆర్ఎస్, సీపీఐ, కూడా మద్దతు ప్రకటించాయి. దీంతో శ్రీశైలం – హైద్రాబాద్ ప్రధాన రోడ్లు నిర్మనుషంగా మారాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



# నర్వ మండల కేంద్రంలో బందు ప్రశాంతం

### , దుకాణదారులు స్వచ్ఛందంగా బందును పాటించారు.

### – నర్వ అంబేద్కర్ కూడలిలో వివిధ కుల అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు ధర్నా

**అక్షర కలం/నర్వ/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 18.**





నర్వ: నర్వ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రములో బీసీ జేఏసీ, అఖిలపక్ష, బహుజన ప్రజాసంఘాల వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. మరియు అంబేద్కర్ కూడలిలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని వాణిజ్య, వ్యాపార, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. నర్వ మండల కేంద్రంలో మొత్తం బంద్ వాతావరణం నెలకొంది. నిరసనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, బీసీ జనాభాకు తగ్గ రీతిలో రిజర్వేషన్లు ఇవ్వకపోవడంలో అన్యాయం జరుగుతుందని అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 %శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఆ మేరకు వెంటనే నిర్ణయం తీసుకోవాలని వివిధ కుల సంఘాలు ధర్నాలు నిరసనలు తెలియపరుస్తున్నారు. బంద్ కారణంగా నర్వ నుండి వివిధ పట్టణాల గ్రామాలకు వెళ్లే రవాణా వ్యవస్థ కూడా ప్రయాణికులక పై ప్రభావితమైంది. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదురు కొంటున్నారు . బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్తగా శాంతియుతంగా బంద్ ప్రశాంతంగా జరగాలని ఉద్దేశంతో నర్వ పోలీసుల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నర్వ మండలంలోని ప్రధాన చౌరస్తాలు, బస్టాండ్ పరిసరాల్లో పోలీసులు ప్రతిష్ఠాప్తంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల నాయకులు వివిధ పార్టీ నాయకులు బహుజన సంఘాల నాయకులు రాజకీయ నాయకులు బీసీ జేఏసీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం నిరంతరం ఆందోళనలు చేస్తాం,: సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**



42% బీసీ రిజర్వేషన్స్ సాధన కోసం ఈరోజు బీసీ బంద్ ను ఘనంగా విజయవంతం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు, నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు, యువత అందరికీ తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కుల కోసం, మన వర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అప్రతిహతంగా స్పందించి బంద్‌ను విజయవంతం చేశారు. ఇది బీసీ సమాజ ఏకతకు ప్రతీకగా నిలిచింది. బీసీ సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, 42% బీసీ రిజర్వేషన్లు, ఆర్థిక హక్కులు, విద్యా అవకాశాల పరిరక్షణకు స్పష్టమైన విధాన నిర్ణయాలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ విజయవంతమైన బంద్‌లో భాగమైన ప్రతి ఒక్కరికి మరోసారి ధన్యవాదాలు. బీసీ సమాజ ఐక్యతతో భవిష్యత్తులో కూడా మన హక్కుల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నాము.

# ఎంపీ రఘురాం రెడ్డి గారి నిధులతో..మంగళ గూడెం స్మశాన వాటికలో చేతిపంపు ఏర్పాటు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం రూరల్: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నిధులతో మంగళ గూడెం గ్రామంలోని హిందూ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన చేతిపంపును కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా..స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి మాట్లాడుతూ.. ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరెల్లి ప్రసాద్, కన్నేటి అనిల్, భోజడ్ల వెంకటయ్య, ఉసికల కాటయ్య, కొప్పుల నాగేశ్వరరావు, వేము శ్రీను, వీరెల్లి సత్యనారాయణ, చంద్ర గాని వెంకన్న, రావుల నరసింహారావు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పథకానికి ఎంపికైన కోదాడ పట్టణానికి మాస్టర్ ప్లాన్ తయారు చేయడంలో భాగంగా శనివారం మొదటి స్టేక్ హోల్డర్ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ ఆధ్వర్యంలో జరిగింది.

**సూర్యాపేట అక్టోబర్ 18 అక్షర కలం ప్రతినిధి :**

ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకానికి ఎంపికైన కోదాడ పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకునేందుకు మాస్టర్ ప్లాన్ అవసరమని భవిష్యత్తులో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్లు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, డ్రైనేజీ, ఇరిగేషన్, విద్య వ్యవస్థ కూడ అభివృద్ధి చెందాలని అర్బన్ డెవలప్మెంట్ ప్లాన్ సరిగా లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చని పురపాలిక, ప్రజారోగ్య, రెవిన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, మార్కెటింగ్, రోడ్లు భవనాలు, అటవీ శాఖ పోలీస్, ఎలక్ట్రిసిటీ, విద్య,ఆర్టీసీ, ముఖ్య ప్రణాళిక, హౌజింగ్ ప్రతి శాఖ వారి శాఖకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని ప్రొఫార్మాలో పొందుపరచి వచ్చే శనివారం కల్లా కోదాడ మున్సిపాలిటీ వారికి అందచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్విని, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, సిపిఓ కిషన్, జిల్లా అటవీ అధికారి సతీష్, ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్, మున్సిపల్ డి ఈ సాయి లక్ష్మి, టి పి ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# 42% రిజర్వేషన్ పై తెలంగాణ రాష్ట్ర బందు విజయవంతం



**అక్షర కలం/ ధన్వాడ/నారాయణపేట జిల్లా ప్రతినిధి:, అక్టోబర్ 18.**

ధన్వాడ బీసీ,జేఏసీ పిలుపుమేరకు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుంకు ఉమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం జనగణన నిర్వహించి బిసిల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీల మంట ఏకమై బిసి 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచే వరకు కొట్లాడుతూనే ఉంటామని కొట్లాడి తెలంగాణ ఎలా చేర్చుకున్నామో బిసి 42 శాతం రిజర్వేషన్ కూడా అదే విధంగా అమలుపరిచే వరకు కొట్లాడుతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిసి బంద్ విజయవంతం



**అక్షర కలం**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో చేపట్టిన బంద్ విజయవంతమయిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా పార్టీ శ్రేణులు,వివిధ సంఘాల నాయకులు బంద్‌కు మద్దతు ప్రకటించారు. విద్య, వ్యాపార,వాణిజ్య అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపారన్నారు. బంద్ కు సహకరించిన వాణిజ్య వ్యాపార విద్యాసంస్థలు మరియు అఖిలపక్ష నాయకులందరికి ధన్యవాదములు తెలిజేస్తున్నాము అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో అఖిల పక్షనాయకులు హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్,అనుముల అంజి, రాచమళ్ళ ఆంజనేయులు నర్సింగ్ వెంకటేశంగౌడ్,షేక్ సుభాని,చెన్నబోయిన లక్ష్మయ్య,భాస్కర్ రెడ్డి,పిట్టల కృష్ణ,ఇరిగి రవి,అనుముల జీవన్,దండం శీను,కోమల్ల బుచ్చిబాబు,అల్లం రాజు, పిట్టల తిరుమల్, ఎల్లయ్య,చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన బీసీలు, ఇది ఆరంభం మాత్రమే, 42% రిజర్వేషన్లు దక్కించే వరకు పోరాడుతాం.

**అక్షర కలం /నారాయణపేట జిల్లా ప్రతినిధి:, అక్టోబర్ 18.**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో 42 శాతం బీసీల రిజర్వేషన్ల కోసం బందు కార్యక్రమాన్ని మరికల్ మండల కేంద్రంలో అఖిలపక్ష ఆధ్వర్యంలో విజయవంతం చేయడం జరిగింది. శనివారం మండల కేంద్రంలో అఖిలపక్ష ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా బీసీ నాయకులు వీరబశాంత్ కుమార్, కానుగంటి నారాయణ, సూర్య మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వాలు మాట నిలబెట్టుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రాజేష్ కుమార్, ఎల్ రాములు, కుమ్మరి రాజు, సురిటి చంద్రశేఖర్, మతిన్సెట్, కే కృష్ణయ్య, అచ్చు శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి సీమా గోపాల్, గొల్ల రాజు,గొల్ల కృష్ణయ్య, అశోక్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## వెలవెలబోతున్న మక్తల్ బస్టాండు .



అక్షర కలం /నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18.

మక్తల్ : తెల్లవారుజాము నుండి కిటకిటలాడే మక్తల్ బస్టాండ్ రాష్ట్రవ్యాప్తంగా శనివారం బందు పిలుపు మేరకు బస్టాండ్ లో ప్రయాణికులు లేక బోసిపోయింది. జాతీయ రహదారిపై మక్తల్ బస్టాండ్ ఉన్నందున ఆంధ్ర.కర్ణాటక.తెలంగాణ బస్సులు రాకపోకలతో తెల్లవారు జాము నుండే కిటకిటలాడేది. 42 శాతం రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని బీసీలకు న్యాయం జరగాలని శనివారం రోజు అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకుల బందుకు పిలుపునిచ్చారు. ప్రయాణికులకు ముందుగా ఈ సమాచారం తెలియడంతో జనాలు బస్టాండ్ ప్రాంతంలో కనిపించలేదు.ప్రయాణికులు ఎవరు లేక బస్టాండ్ లో ఉన్న కుర్చీలు ఖాళీగా కనిపించాయి .ముందస్తు జాగ్రత్తగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి సిబ్బందితో ప్రహర నిర్వహించారు.

## నీటి సంపులో పడి చిన్నారి మృతి .



అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్,18

నర్వ: నర్వ గ్రామంలో చిన్నారి ఆడుకుంటూ వెళ్లి సాయంత్రం ( 18 నెలలు) చిన్నారి నీటి సంపులో పడి మృతి చెందింది స్థానికుల వివరాల ప్రకారం గొల్ల శివరాం తల్లి పావని కూతురు రాజేశ్వరి (18నెలలు ) నానమ్మ పక్కన కూర్చోబెట్టు కొని గడ్డి తొలగిస్తుండగా రాజేశ్వరి చిన్నారి ఇంటి పక్కన ఉన్న సంపులో పడి మృతి చెందింది కొద్దిసేపటికి అవ్వ చిన్నారి వెతకగా కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతుకగా సుమారు అరగంట తర్వాత సంపులో చిన్నారిని చూసి మృతి చెందిందని తెలియగానే కుటుంబ సభ్యుల కన్నీరు మున్నీరు అయ్యారు. తల్లి పావని పెద్దకుమారునికి ఆరోగ్యం క్షిణించడంతో మక్తల్ హాస్పిటల్ కు వెళ్ళగా తండ్రి గొర్రెల కాపరిగా వేరే పట్టణానికి వెళ్లారు చిన్నారి మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## బీసీ బందుకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు...

### – సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్....

కొల్చారం, అక్టోబర్ 18 (అక్షర కలం):-



నేడు జరగబోయే బీసీ బందుకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, రాష్ట్ర బీసీ బందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలని ఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సాధ్యం కాని జీవోలతో బీసీ ప్రజలను మాయ మాటలు చెబుతూ కాంగ్రెస్ బీసీ లకు ఇచ్చిన హామీలన్ని నిలబెట్టుకోవాలని, రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ జీవో 9 ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా నేడు రాష్ట్ర బంద్ కు పిలుపును ఇచ్చిన నేపథ్యంలో ఈ బందుకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని, కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు నమ్మే రోజులు పోయాయని తెలుపుతూ ఈరోజు జరగబోయే బిసి బందుకు పూర్తి మద్దతు బిఆర్ఎస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలుపుతూ బిసి బందుకు పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.

## కొండాపూర్ గురుకుల అధ్యాపకుడికి డాక్టరేట్

### అభినందించిన ప్రిన్సిపల్ రాజారాం



అక్షర కలం,/ నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్: 18.

ధన్వాడ: నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన బాలుర గురుకుల కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్న రాజా శ్రీనాథ్ రెబ్బ ను శనివారం ప్రిన్సిపల్ ఎం. రాజారాం శాలువా, పూల బొకేతో సత్కరించారు. రాజా శ్రీనాథ్ పాలమూరు యూనివర్సిటీలో సూక్ష్మజీవ శాస్త్రంలో తన డాక్టరేట్ ను పూర్తి చేశారు. పియూ స్నాతకోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కొండాపూర్ గురుకుల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం డాక్టర్ రాజశ్రీనాథ్ ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాజా శ్రీనాథ్ తన వృత్తి జీవితంలో మరెన్నో అవార్డులు, రివార్డులు పొందాలని అభిలాషించారు. కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సాంబయ్య నాయక్ అధ్యాపకులు లక్ష్మయ్య, పురుషోత్తం, ఉపాధ్యాయులు నరేంద్ర మూర్తి, తిమ్మప పాల్గొన్నారు.

## మా వాటా మాకు కావాలి

నల్లగొండ, అక్టోబర్ 18 (అక్షర కలం) ప్రతినిధి :

స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌కు నాగార్జున ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. శనివారం కళాశాల ప్రధాన ద్వారం వద్ద అధ్యాపకులంతా ఏకమై, బీసీ రిజర్వేషన్ల పెంపు ఆవశ్యకతను నొక్కి చెబుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, "రాజ్యాధికారంలో మేమెంతో... మాకంత వాటా దక్కాలి" అనే నినాదాలు చేస్తూ తమ గళాన్ని వినిపించారు. బీసీల జనాభా దామాషాకు అనుగుణంగా వారికి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తగిన ప్రాతినిధ్యం కల్పించడం సామాజిక న్యాయానికి మూలస్తంభమని వారు స్పష్టం చేశారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాధికారంలోనూ, స్థానిక సంస్థలలోనూ కనీసం 42% రిజర్వేషన్లు కల్పించడం అత్యంత సమంజసమైన, న్యాయమైన చర్య అని అన్నారు. చారిత్రక సామాజిక, ఆర్థిక వివక్షకు గురైన బీసీ వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలంటే, రిజర్వేషన్ల పెంపు తప్పనిసరి అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్ళు డా. పి. రవికుమార్, డా. పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

### సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు కానుగుల వెంకటయ్య



అక్షర కలం, ఆమనగల్లు :

కేంద్ర బిజెపి ప్రభుత్వము తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల అవ లంబిస్తున్న ద్వంద వైఖరిని నిరసిస్తూ ఆమనగల్లు మండల కేంద్రంలో బంద్ పాటిస్తూ శ్రీశైలం జాతీయ రహదారి ఆవరణలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము జీవో 9 తీసుకువచ్చి గవర్నర్ కు బిల్లు పంపితే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు పార్లమెంట్లో బిల్లును ఆమోదించకుండా కాలయాపన చేస్తూ బీసీలకు అన్యాయం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బీసీల పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జీవో నెంబర్ 9 అమలు చేసి రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిప్పళ్ళ శివశంకర్, సీపీఎం నాయకులు గుమ్మడి కురుమయ్య,పుట్టి యాదయ్య, కొత్ర మల్లేష్, కొమ్ము చెన్నయ్య, జినుకుంట్ల దైవానందం, బట్టు పర్వతాలు, తొగరి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

### బీసీల ను బిజెపి పట్టించుకోవడం లేదు

### ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

### బీసీ బంద్ కు మద్దతుగా నల్గొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

అక్షరకలం నల్గొండ





రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బీసీ బంద్ కు మద్దతుగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నల్గొండ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుండి ఎన్జీ కళాశాల మీదుగా రామగిరి, బస్టాండ్, ప్రకాశం బజార్, దేవరకొండ రోడ్డు, డిఈఓ ఆఫీస్ నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ దేశంలో మార్పు కోసం మేమెంతో మాకు అంత అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని అన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి గవర్నర్ కు పంపించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు బిజెపి మొదటి నుంచి మోకాలడ్డుతుందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై న్యాయస్థానాలలో చుక్కెదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ బీసీల 42 శాతం రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు న్యాయం చేసే విధంగా కృషి చేశాడని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేస్తుందని అన్నారు. నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బీసీల ను బిజెపి పట్టించుకోవడంలేదని విమర్శించారు. బీసీ బంద్ కు సహకరించిన విద్యా, వ్యాపార సంస్థలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న కైలాస నేత, మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, గడిగ శ్రీనివాస్, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్ సుందర్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, అల్లి సుభాష్ యాదవ్, జహంగీర్ బాబా, గురిజ వెంకన్న గౌడ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, మహమ్మద్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, పోలే జయ కుమార్, పరశురాం, కె.వి.ఆర్ సతీష్, దాసరి విజయ్, గోపాల్,వంశీ, రాజు, బిలాల్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ లో పాల్గొన్న సిపిఐ నాయకులు.

## బంద్ ప్రశాంతం విజయవంతం

అక్షర కలం /నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 18.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాలు ఇచ్చిన బందు పిలుపులో భాగంగా సిపిఐ పార్టీ నాయకులు స్వచ్ఛందంగా ఆందోళన కొనసాగించారు. లి మండల కేంద్రంలో సెంటర్లో తిరుగుతూ బంద్ నిర్వహించారు. అనంతరం బైక్ పై ర్యాలీ నిర్వహిస్తు బీసీ బంద్ జయప్రదం చేయాలని వారు నినాదాలు చేశారు. అనంతరం బీసీ సంఘాలు తో వివిధ రాజకీయ పార్టీల తో కలిసి సురక్ష బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తు అంబేద్కర్ సెంటర్ లో నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ.....బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు విజయ వంతం ,బీసీ లు రిజర్వేషన్ అమలు జరిగితే బీసీ లు సామాజికంగా,ఆర్థికంగా , రాజకీయ%శీ% గా అభివృద్ధి చెందుతారని ఉద్దేశం తో కొందరు బీసీ రిజర్వేషన్ ను కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని,అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినప్పుడు అసలు అడ్డుకునే వారు ఎవరని వారు ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా మొత్తం జనాభాల 50% పైన ఉన్నటువంటి బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు అవకాశాలు కల్పించడం లేదని ఇప్పటికైనా బీసీలు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగితే అభివృద్ధి చెందుతారని కావాలని రిజర్వేషన్లు అడ్డుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్42 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పైన స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.తెల్లవారుజాము నుండి ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటయ్య సంతోష్ మండల నాయకులు ఎన్. అంజిలప్ప ,ఏఐటీయూసీ.మండల అధ్యక్షులు వెంకటయ్య, కాశప్ప అంజి ,పాల్గొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిసి సంఘాలతో కలిసి జరిగిన ర్యాలీ కార్యక్రమంలో లినర్సింలు ఇగణేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955